శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డిని ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ ఆసియ మోహిన్ ఆధ్వర్యంలో పూల గుచ్చం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు పోలీసులకు సహకరించాలని అప్పుడే శాంతి భద్రత సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు. అందరి సహకారంతో లింగంపేట్ పోలీస్ స్టేషన్‌కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువద్దామని అన్నారు. కార్యక్రమంలో వాజీ ఎంపిటిసి ఏదుల్ నాయకులు పాపయ్య దుర్గయ్య సాయిలు తదితరులున్నారు.



ఎస్ఐని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

నిజామాబాద్-కామారెడ్డి

సోమవారం | ఫిబ్రవరి 12, 2024 | www.navatelangana.com

తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

- 15న రక్తదాన శిబిరం

నవతెలంగాణ-కామారెడ్డి

తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ 68వ జన్మదినం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 15 వ తేదీ గురువారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్టు కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు, అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం మాట్లాడారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం గతేడాది సైతం 187 యూనిట్ల రక్తాన్ని సేకరించామని, అదేవిధంగా ఈసారి మెగా రక్తదాన శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి నిర్వహించను న్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,రక్తదాతలు రక్తదానం చేయడానికి ముందు కు రావాలని, రక్తదానం చేసినవారికి షబ్బీర్ అలీ నుంచి ప్రశంస పత్రాన్ని, అభినందన జ్ఞాపికను అందజేయనున్నట్టు తెలిపారు. వివరాలకు 9492874006, 9553181399, 9866201500 సంప్రదించండి

బీజేపీలో కుమ్ములాటలు

- అరవింద్‌కు టికెట్ ఇవ్వొద్దంటూ నిరసనలు
- రెండు వర్గాలుగా చీలిన క్యాడర్





ఎంపీ అరవింద్‌కు హటావో.. బీజేపీకి బచావ్ అంటూ ప్లకార్డుల ప్రదర్శన.. దిష్టిబొమ్మ దహనం (ఫైల్)

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. బీజేపీలో కుమ్ములాటలు వెలుగుజూస్తున్నాయి. ఎంపీ అరవింద్ తీరుపై ఇప్పటికే గుర్రుగా ఉన్న ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు.. ఆయనకు ఈసారి ఎంపీ టికెట్ ఇవ్వొద్దంటూ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. బహిరంగంగా ఆందోళనలు చేపడుతుండటం గమనార్హం. దీంతో ఆ పార్టీలో అంతర్గత విభేదాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.

నిజామాబాద్ ఎంపీగా ధర్మపురి అరవింద్ గెలిచినప్పటి నుంచి ఇప్పటివరకు ఆయనకు వ్యతిరేకంగా ఆ పార్టీలోని నాయకులు, కార్యకర్తలు నిరసనలు ఆగడం లేదు. ఎంపీగా గెలిచిన నాటి నుండి కార్యకర్తలను నాయకులు ఏ మాత్రం పట్టించుకోకుండా ఉంటూ ఒంటెద్దు పోకడలకు పోతున్నట్టు ఆ పార్టీ వారే బహిరంగంగానే ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు నచ్చిన వారికే మండల, బూత్ స్థాయి నాయకులను ప్రకటిస్తూ ఇష్టానుసారంగా పార్టీ వ్యతిరేక పనులు చేపడుతున్నట్టు ఆరోపణలు. దీంతో గత ఆగస్టులో ఆర్మూర్ నియోజకవర్గంలోను నాయకులు హైదరాబాద్ వెళ్లి తమ పదవులు తొలగించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షునికి ఫిర్యాదు చేశారు. అయినా ఇంకా ఏమాత్రం తగ్గలేదు. తాజాగా పార్లమెంట్ పరిధిలోని జగిత్యాల్‌లో ఇటీవల అరవింద్ కో హటావో... బిజెపి కో... బచావో నినాదాలతో రోడ్డు పైకి వచ్చి నిరసన చేపట్టారు. అంతేకాకుండా ఓ బిజెపి నాయకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేస్తే అక్కడ ఉన్న బిజెపి నాయకులు కాపాడారు. అరవింద్‌ను బీజేపీ పార్టీ నుండి పంపించాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. క్రమశిక్షణ గల పార్టీ అని చెప్పుకునే బీజేపీ నాయకులు.. ఎంపీ తీరుతో రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది.

విద్యుత్ దీపాలు ప్రారంభం

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని మోడేగాం గ్రామంలోని మసీదు వద్ద పద్మాజివాడి ఎం.పి.టి.సి జూకంటి సుజాత ఆదివారం హైమాస్ట్ లైట్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్, జహీరాబాద్ ఎం.పి బిబి పాటిల్ సహకారంతో విద్యుత్‌దీపాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌కు దిక్కెవరు

- బోధన్‌లో గులాబీ పార్టీకి దిశా, నిర్దేశం చేసే వారు కరువు
- అయోమయంలో గులాబీ క్యాడర్
- ఓటమి తర్వాత విదేశాలకు మాజీ ఎమ్మెల్యే షకీల్
- కుమారుడి కేసులో ఇబ్బందులు పడుతున్న వైనం
- ఇతర పార్టీల వైపు నాయకుల, కార్యకర్తల చూపులు

నవతెలంగాణ-బోధన్



గులాబీ పార్టీ వైభవం గతమెంతో ఘనం. నేడు అధోగతి. శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం కోల్పోవడంతో నాయకులు, కార్యకర్తలలో ఉత్తేజం తగ్గింది. అందులో బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన మాజీ ఎమ్మెల్యే షకీల్ ఓటమి చెందడంతో ఆ పార్టీ శ్రేణులు చేసేదేమిలేక సైలెంట్ అయిపోయారు. ఓటమి తర్వాత ఆయన కార్యకర్తల ఓదార్పు సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత కార్యకర్తలకు ఆయన అందుబాటులో లేకుండా పోయారు. తన వ్యక్తిగత పనులపై విదేశాలకు వెళ్లిపోవడంతో బోధన్‌లో గులాబీ పార్టీ క్యాడర్ నిస్తేజంగా మారిపోయింది. గతంలో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రోజు సోషల్ మీడియాలో హల్ చల్ చేసే నాయకులు, కార్యకర్తలు నేడు ఆదరణ కరువై స్తబ్దుగా మారారు. ఆనాడు ప్రెస్ మీట్‌లు పెట్టి హంగామా చేసే నాయకులు మిన్నకుండిపోయారు.

విదేశాలలోనే మాజీ ఎమ్మెల్యే షకీల్..

అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఒకసారి మాత్రమే పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆ తర్వాత తన స్వంత పనుల నిమిత్తం విదేశాలకు వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా ఆయన కుమారుడు రాహిల్ ప్రగతి భవన్ వద్ద నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ బారికేడ్లను ఢీకొట్టిన ఘటన రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపింది. ఆ ఘటన ఏకంగా పోలీసు అధికారుల మెడకు చుట్టుకుని ఇద్దరిపై కేసు నమోదైంది. బోధన్ మాజీ సీఐ సైతం ఆనాడు బీఆర్ఎస్ పార్టీ నాయకులకు అనుకూలంగా పని చేసి కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని విమర్శలు వ్యక్తమైయ్యాయి. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే కుమారుడి ఘటనలో మాజీ సీఐ పై అధికారులు కేసు నమోదు చేయడం ఈ విమర్శలకు బలం చేకూరినట్లయింది. మాజీ ఎమ్మెల్యే కుమారుడు చేసిన ఘటన గోటితో పోయేదానికి గొడ్డలితో తెచ్చుకున్నారని అంతటా విమర్శలు వచ్చాయి. ఇలా కుమారుడి కేసులో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ బోధన్ నియోజకవర్గం వైపు తొంగి చూడడం లేదని కార్యకర్తలు పేర్కొంటున్నారు.

కాంగ్రెస్ వైపు నాయకుల చూపు..

బోధన్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు మందగించాయి. అలాగే కార్యకర్తలకు భరోసా ఇచ్చే వారు కరువయ్యారు. ముఖ్య నాయకులు సైతం రాజకీయ పరిస్థితులు గమనిస్తూ సైలెంట్ అయిపోయారు. ఈ క్రమంలో నవీపేట్, రెంజల్, సాలూర మండలాల్లో పలువురు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. రాజకీయంగా వారికి స్పష్టమైన హామీ ఇస్తే పార్టీలో చేరడానికి వారు సిద్ధమైనట్లు వినికిడి. ఎన్నికల ముందు బోధన్ పట్టణంలో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన తూము శరత్‌రెడ్డి అప్పుడు పీసీసీ అధ్యక్షునిగా ఉన్న రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు పలువురు కౌన్సిలర్లు పార్టీలో చేరారు. అలాగే ప్రస్తుతం మరికొంత మంది బోధన్ పట్టణంలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో పలు నియోజకవర్గాలలో పార్టీ సమావేశాలు జరుగుతున్నా బోధన్ నియోజకవర్గంలో ఇప్పటికి నియోజకవర్గ సమావేశం జరగలేదు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అయినా కల్వకుంట్ల కవిత కూడా బోధన్ నియోజకవర్గం వైపు దృష్టి సారించకపోవడంతో నాయకులు, కార్యకర్తలకు భరోసా లేకుండా పోయింది. దాంతో సమయం వచ్చిప్పుడు ఇతర పార్టీలో చేరడానికి కార్యకర్తలు, నాయకులు సిద్ధమైనట్లు ప్రచారం.

విద్యారంగానికి అరకొర నిధులు సరికాదు

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రభుత్వ విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం సరికాదని ఎస్ఎఫ్ఐ నగర కమిటీ నాయకులు అన్నారు. తక్కువ కేటాయింపులకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యాల్‌కల్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ నగర కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ నిన్న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఓట్ ఆన్ బడ్జెట్ ప్రవేశపెట్టిందని అందులో విద్యారంగానికి కేవలం 7.8 శాతం అంటే 21,389 కోట్ల రూపాయలు కేటాయించిందని గత బడ్జెట్ తో చూసినప్పుడు కేవలం 1.31 శాతం మాత్రమే పెంచారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రాక ముందు బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి, ఇప్పుడు గత ప్రభుత్వ ఆనవాయితీని కొనసాగిస్తుండడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా ఈ బడ్జెట్లో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, సంక్షేమ హాస్టల్లో మెస్, కాస్మోటిక్ చార్జీల బిల్లులపై స్పష్టత లేదని తెలిపారు. అలాగే యూనివర్సిటీల అభివృద్ధికి గానీ, శిథిలా వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల పునర్నిర్మాణం కోసం గాని, మధ్యాహ్న భోజనం సంబంధించి గాని, ఖాళీగా ఉన్నటువంటి బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలకు సంబంధించి గాని ఇప్పుడు కేటాయించిన నిధులు ఎంత మేర సరిపోతాయో రాష్ట్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ విద్యారంగ అభివద్ధి కృషి చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు వేణు, నగర నాయకులు శైలజ, విష్ణు మరియు ఎస్ ఎఫ్ ఐ యూనిట్ కమిటీ సభ్యులు సజన్,రోహిత్,వంశీ, జనార్ధన్,అభి, వర్ధ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వసతులు కల్పించాలి

- సేవలను కూడిన వైద్యం అందించాలి
- ఆస్పత్రిలో పరిశుభ్రతను పాటించాలి
- జిల్లా ఆస్పత్రిని సందర్శించిన వైద్య విధాన పరిషత్ కమిషనర్
- ఐసీయూలో పేషెంట్‌ను కొరిన ఎలుక

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిలో ఎలుకలు ఐ సి యూ వార్డులో చికిత్స పొందుతున్న రోగి పై దాడి చేయడం కలకలం రేపింది. స్పందించిన వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ ఆదివారం జిల్లా ఆసుపత్రిని సందర్శించి ఐసియు, ట్రామా కేర్, శస్త్ర చికిత్స కేంద్రాలతో పాటు పలు వార్డులను సందర్శించి, ఎలుకలు దాడి చేసి గాయపరిచిన రోగిని పరామర్శించి ఇకనుండి ఎలాంటి భయం వద్దని అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని రోగులకు, రోగుల బంధువులకు హామీ ఇచ్చారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసి నాణ్యమైన వైద్య సేవలను రోగులకు అందించాలని పరిశుభ్రత పాటించాలని ఆసుపత్రి సూపరిండెంట్ విజయలక్ష్మీని ఆదేశించారు.

తూతూ మంత్రంగానే తనిఖీలు

ఆదివారం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తనిఖీకి వచ్చిన వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ ఎలుకలు రావడానికి గల కారణాన్ని చూడవలసింది పోయి, కేవలం వార్డులను, రికార్డులను మాత్రమే తనిఖీ చేశారు. చుట్టు పరిశుభ్రత ఎలా ఉంది, శానిటేషన్ వర్క్స్ బాగా నడుస్తుందా లేదా అనే విషయంపై ఆరా తీయలేదు. ఎలుకలు రావడానికి కారణం శానిటేషన్ అనే విషయాన్ని కమిషనర్ మర్చిపో యారు. జిల్లా ఆస్పత్రిలో 28 మంది శానిటేషన్ వర్కర్లు ఉన్నారు. 28 మంది ఏడుగురు చొప్పున మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తారు. ఎక్కడ చెత్త అక్కడనే ఉంటూ ఎలుకలు, దోమలు వృద్ధి చెందడానికి అవకాశం కలుగుతుంది. అక్కడే డ్రైనేజీ లు సైతం సరిగా లేకపోవడంతో ఎలుకలు ఎప్పుడు సంచరిస్తూ ఉంటాయని రోగులు పేర్కొంటున్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న కమిషనర్

రాత్రి అయితే స్పందించని వైద్య సిబ్బంది

రాత్రి సమయాల్లో రోగులకు ఏ ఇబ్బంది వచ్చినా సిబ్బంది సరిగా స్పందించబోరని రోగుల అటెండెంట్‌లు ఆరోపిస్తున్నారు. సీసీ కెమెరాలు సైతం సరిగా పనిచేయవు. ఈ మధ్యకాలంలో సెల్‌ఫోన్లు ఎక్కువగా జిల్లా ఆస్పత్రిలో దొంగతనాలు జరుగుతున్నాయని రోగుల బంధువులు పేర్కొంటున్నారు. దీని అరికట్టవలసిన అధికారులు సిబ్బంది, రోగులకు రోగుల బంధువులకు ఉచిత సలహా ఇస్తున్నారని రోగుల బంధువులు పేర్కొంటున్నారు. మీ వస్తువులను మీరు జాగ్రత్తగా ఉంచుకోండి అని చెప్పడం తప్పితే దొంగతనాలు జరగకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం కానీ సరైన నిగా పెట్టడం కానీ చేయడం లేదు. సెక్యూరిటీ సిబ్బంది ఎందరు ఉన్నారు, ఏమి చేస్తున్నారు అనే సందేహాన్ని రోగులు రోగుల బంధువులు వ్యక్తం చేస్తున్నారు.



డ్రయినేజీ వద్ద నిలిచిన మురుగునీరు



అపరిశుభ్రంగా ఉన్న మురుగుకాలువలు



ఆస్పత్రిలో ఎక్కడి చెత్త అక్కడే

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా

23 మంది ఎంపీడీవోల బదిలీలు

నవతెలంగాణ-కామారెడ్డి/ఆర్మూర్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవోలు బదిలీ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 24 మంది ఎంపీడీవోలను బదిలీ చేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. కామారెడ్డి జిల్లా నుంచి 13 మంది బదిలీ కాగా, నిజామాబాద్ జిల్లా నుంచి 20 మంది ఎంపీడీవోలు బదిలీ అయ్యారు. జిల్లాకు బదిలీ చేయగా.. ఇంకా మండలాలు కేటాయించలేదు.

కామారెడ్డి జిల్లాలో

క్ర.సం పేరు	పనిచేసే ప్రదేశం	బదిలీ
1. టి చిన్నారెడి	దోమకొండ	మెదక్
2. కే రవిశ్వర్ గౌడ్	గాంధారి	మెదక్
3. జి వెంకటేశ్వర్	పిట్లం	నిజామాబాదుకు
4. ఏ బాలకృష్ణ	మాచారెడ్డి	నిజామాబాద్
5. కే నాగేశ్వర్	కామారెడ్డి	మెదక్
6. కే లక్ష్మి	తాడ్వాయి	సంగారెడ్డి
7.ఎం సుబ్రహ్మణ్యం	నసురుల్లాబాద్	మెదక్
8. ఏ అనంతరావు	భిక్కనూర్	నిజామాబాద్
9. బి ఆనంద్	బిచ్కుంద	మెదక్
10.సంతోష్‌కుమార్	జుక్కల్	నిజామాబాద్
11. ఎస్ శంకర్	రామారెడ్డి	నిజామాబాద్
12. ఎం రఘు	నాగిరెడ్డిపేట్	మెదక్,
13.వి బాలకృష్ణ	రాజంపేట	నిజామాబాద్

నిజామాబాద్ జిల్లాలో

క్ర.సం పేరు	బదిలీ	క్ర.సం పేరు	బదిలీ
1. గోపిబాబు	కామారెడ్డి	11. వి కమలాకర్	కామారెడ్డి
2. సంతోష్‌కుమార్	కామారెడ్డి	12. బషిరుద్దీన్	కామారెడ
3. రాజేశ్వర్	కామారెడ్డి	13. బి.శంకర్	సంగారెడ్డి
4. బిఎస్ నీలావతి	కామారెడ్డి	14. కె.రాజేశం	కామారెడ్డి
5. బి.రాములు	కామారెడ్డి	15. టి.సంతోష్‌రెడ్డి	కామారెడ్డి
6. ఎం.దామోదర్	మెదక్	16. కె.రాజ్‌వీర్	ఆదిలాబాద్
7. కె.నాగవర్ధన్	కామారెడ్డి	17.టి.శ్రీనివాస్‌రెడ్డి	సంగారెడ్డి
8. సాజిద్ అలీ	కామారెడ్డి	18. పి.భారతి	కామారెడ్డి
9. జి.బాలగంగాధర్	ఆదిలాబాద్	19. బి.శ్రీనివాస్	కామారెడ్డి
10. కె.లక్ష్మణ్	ఆదిలాబాద్	20. టి.పర్బన్న	కామారెడ్డి

లైబ్రెరీలో పోలీస్‌స్టేషన్

- ఉర్దూ స్కూల్లో ఎంపీడీవో కార్యాలయం
- కొత్త మండలాల్లో కార్యాలయాలకు సొంత భవనాలు కరువు
- ఎనిమిదేండ్లుగా అద్దె భవనాల్లోనే కొనసాగుతున్న వైనం
- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలెన్నడో..?

నవతెలంగాణ-ఏర్గట్ల

ప్రజలకు కార్యాలయాలను చేరువ చేయడంతో పాటు పరిపాలన సౌలభ్యం కోసం 2016లో అప్పటి ప్రభుత్వం కొత్త జిల్లాలతో పాటు మండలాలను ఏర్పాటు చేసింది. అప్పటికప్పుడు ప్రభుత్వ కార్యాలయాల కోసం అక్కడున్న పరిస్థితులను బట్టి పలుచోట్ల అద్దె భవనాల్లో, స్కూళ్లు, లైబ్రెరీల్లో ఏర్పాటు చేశారు. అయితే కొత్త మండలాలు ఏర్పాటై ఎనమిదేండ్లు కావొస్తున్నా.. వాటికి ఇప్పటికీ సొంత భవనాలు నిర్మించకపోవడ గమనార్హం. ఏర్గట్లలో పోలీస్‌స్టేషన్ గ్రంథాలయంలో కొనసాగుతుండగా, ఎంపీడీవో కార్యాలయం ఉర్దూ మీడియం స్కూల్లో, ఎమ్మార్వో ఆఫీస్ అయితే ఏకంగా ఒక కులసంఘం భవనంలో తన కార్యకలాపాలు నిర్వహిస్తుంది. కొత్త ప్రభుత్వమైన సొంత భవనాలు నిర్మించేనా అని స్థానికులు ఎదురుచూస్తున్నారు.

ఏర్గట్ల మండలం 2016లో ఏర్పాటైంది. నాటి నుండి ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత భవనాల నిర్మాణం జరగలేదు. కార్యాలయాలకు వచ్చే మండల ప్రజలకు కనీస అవసరాలైన తాగు నీరు, మూత్ర విసర్జన, వాహనాలు నిలుపుకోవడానికి ప్రాంతం దొరకక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్ని అద్దె భవనంలో కొనసాగడంతో యజమానుల చేత అద్దె కష్టాలతో ఉద్యోగులు కూడా కొన్ని సందర్భాల్లో ఇబ్బందులను ఎదుర్కొన్నారు.

ఇదిలా ఉండగా ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలైన పోలీస్ స్టేషన్ గ్రంథాలయంలో కొనసాగుతుండగా.. ఎంపీడీఓ కార్యాలయం ఉర్దూ పాఠశాలలో, ఎమ్మార్వో కార్యాలయం గౌడ సంఘంలో కొనసాగుతున్నాయి. మండలం ఆవిర్భావం జరిగి 8 సంవత్సరాలు గడుస్తున్నా విద్యాశాఖకు చెందిన ఎమ్మార్సీ భవనం ఇప్పటికి కూడా ఉమ్మడి మండలంలోనే కొనసాగుతుంది. ఎమ్మార్సీ భవనం కోసం గత రెండు సంవత్సరాల క్రితం స్థల సేకరణ కూడా చేపట్టారు కానీ భవనం నిర్మాణానికి నోచుకోవడం లేదు. మండల సమాఖ్యకు స్వంత భవనం లేక గ్రామ సమాఖ్య భవనంలో కొనసాగుతుంది. మండల వ్యవసాయాధికారికి కార్యాలయం లేక, రైతు వేదికలోని ఏఈఓ క్లస్టర్‌లో, దివ్యంగులైన విద్యార్థుల కోసం నడుస్తున్న భవిత సెంటర్ ఉర్దూ పాఠశాలలో కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలో అద్దెకు ఉన్న కార్యాలయాలన్నింటికి స్వంత భవనాలు నిర్మిస్తే, ప్రజల కష్టాలు తీరుతాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణం పూర్తయినా ప్రారంభానికి నోచనీ కేజీవీబీ

ఏర్గట్ల మండల కేంద్రంలో 3 కోట్ల 35 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తయిన కస్తూర్బా పాఠశాల ప్రారంభానికి నోచుకోక పోగా, ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతుంది. దీనిపై జిల్లా విద్యా అధికారిణి (జి.సి.డి.ఓ) వనితను వివరణ కోరగా పాఠశాలను వేసవి సెలవుల తర్వాత నూతనంగా నిర్మించిన భవనంలోకి మార్చనున్నట్టు తెలిపారు.






కులసంఘం భవనంలో కొనసాగుతున్న తహసీల్దార్ కార్యాలయం.. స్కూల్లో కొనసాగుతున్న ప్రజాపరిషత్ ఆఫీస్

ప్రతిపాదనలు పంపాము

ఎంపీఓ శివచరణ్, ఏర్గట్ల.



మండలంలోని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. వీటికి సంబంధించిన నిర్మాణాలకు ప్రతిపాదనలు ఉన్నతాధికా రులకు పంపాము. ప్రభుత్వం నుంచి మంజూరు వస్తే కార్యాలయాలు నిర్మిస్తాం.

బడ్జెట్లో బీసీ కులాలకు దక్కని వాట

- బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు

నవతెలంగాణ-కామారెడ్డి

బడ్జెట్ కేటాయింపులో బీసీ కులాలకు సరైన వాట దక్కలేదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు అన్నారు. బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఎన్జీవోస్ కాలనీ గల బీసీ సంఘం కార్యాలయంలో బడ్జెట్‌పై ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో ఎంతోమందికి పథకాలు అందుతాయని కలలు కన్నా బీసీ కులాలకు బడ్జెట్లో సరైన వాటా దక్కలేదన్నారు. ఈ బడ్జెట్ లో నైనా బీసీల కష్టాలు తీరుతాయి అనుకుంటే గత బీఆర్ఎస్ ప్రభుత్వం వైఖరిగానే బడ్జెట్ ఉందన్నారు. బీసీలకు సరైన న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయించుతారనుకుంటే ఎనిమిది వేల కోట్లు కేటాయించడం సిగ్గుచేటు అని అన్నారు. జనాభాలో 60 శాతం ఉన్నా ప్రాతినిధ్యంలో 15 శాతమే ఉన్నామని వాపోయారు. బడ్జెట్‌ను సవరించి బీసీల సంక్షేమానికి పదివేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు. నాగోజి నారాయణరావు, అల్వాల గోపాల్, జిల్లా సహాయ కార్యదర్శి గుడిసె చిన్న యాదగిరి, కామారెడ్డి టౌన్ అధ్యక్షులు జుర్రీ గల నరసయ్య. భిక్కనూర్ మండల ఉపాధ్యక్షులు. మాడ రవికుమార్, వడ్డెర సంఘం అధ్యక్షులు రాజు, ఎంబీసీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, మొండి వారి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నిజామాబాద్
సోమవారం | ఫిబ్రవరి 12, 2024 | www.navatelangana.com

తొర్తిలో పారిశుధ్య పనులు



నవతెలంగాణ-ఏర్గట్ల
మండలంలోని తొర్తి గ్రామంలో మండల ప్రత్యేకాధికారి అబ్దుల్ మాలిక్ ఆదివారం మురుగు కాల్వల్లో సోడియం హైపో ఫ్లోరైట్, మలాథియాన్ క్రిమిసంహారక మందులను పారిశుధ్య కార్మికులతో పిచికారి చేయించారు. అనంతరం దోమల నివారణకోసం ఫాగింగ్ చేయించారు. గ్రామంలో గల నీటి ట్యాంకులు, డంపింగ్ యార్డ్ లను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్, కారోబార్ రాకేష్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

అబాకస్‌లో రాష్ట్రస్థాయికి లిటిల్ ఫ్లవర్ విద్యార్థి ఎంపిక



విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్
మెండోర మండలంలోని వెల్గటూర్ విద్యార్థిని అబాకస్‌లో స్టేట్ ప్రథమ స్థానం సాధించిందని తెలిపారు. ఈసంద ర్భంగా పాఠశాల కరస్పాం డెంట్ అజ్మత్ మాట్లాడుతూ.. నిజామా బాద్, ఆర్మూర్ అర్బన్ పాఠశాల లకు ధీటుగా తమ పాఠశాల విద్యార్థులు అబాకస్, ఒలంపిక్, కల్చరల్ ఈవెంట్స్, ఇతర అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. శనివారం జరిగిన అబాకస్ ప్రదర్శనలో స్టేట్ ప్రథమ స్థానం సాధించడం, సెమీ ఒలంపిక్‌లో స్టేట్ 2, 3 స్థానాలు సాధించడం, కల్చరల్ ప్రోగ్రామ్‌లో ఫిట్ విన్నర్‌గా మొదటి స్థానం, జోనల్ గేమ్స్‌లో డిస్ట్రిక్ట్ లెవల్‌కు సెలెక్ట్ కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

గల్ఫ్ కార్మికులసంక్షేమానికి మొండి చేయి చూపించిన బడ్జెట్



నవతెలంగాణ-ఆర్మూర్
గల్ఫ్ కార్మికుల కోసం 500 కోట్ల బడ్జెట్‌తో ఎన్నారై పాలసీ అమలు చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వంపై చాలా ఆశలు ఉండేటని శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఆ ఆశ నిరాశ చేసిందని బిసి సంక్షేమ సంఘం ఎన్నారై అధ్యక్షులు బట్టు స్వామి ఆదివారం తెలిపారు. ఈ ప్రభుత్వం కూడా గల్ఫ్ కార్మికులకు మొండి చెయ్యి చూయించిందని అన్నారు. గల్ఫ్ దేశాల్లో చనిపోయిన కార్మికుల కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం, గల్ఫ్ దేశాల్లో టోల్ ఫ్రీ నం, గల్ఫ్ దేశాల్లో చనిపోయిన డెడ్ బాడీనీ రెండో రోజుల్లో ఇంటికి చేర్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గల్ఫ్ ఏజెంట్ మోసాలు, తెలంగాణలో గల్ఫ్ సెంటర్ ఏర్పాటు చేసి, గల్ఫ్ దేశాలకు వచ్చే వారికి ట్రైనింగ్, వాళ్లకు వచ్చిన పనిపై అవగాహన కల్పించి ఏ కంపెనీపై ఎంత సాలరీపై వెళ్తున్నాడు అని అగ్రిమెంట్. ఒకవేళ అగ్రిమెంట్ ప్రకారం లేకపోతె తిరిగి స్వరాష్ట్రానికి తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ లైసెన్స్ పొందిన ట్రావెల్స్‌కి మాత్రమే అనుమతి ఇవ్వాలని, ప్రభుత్వ లైసెన్స్ పొందిన ఏజెంట్స్ మాత్రమే పని చేయాలని, గల్ఫ్ సెంటర్‌తో అనుసంధానంగా పని చెయ్యాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించి గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

మొక్కల సంరక్షణకు వినూత్న ఆలోచన



మొక్కలకు రక్షణగా ఏర్పాటు చేసిన కేజ్‌వీల్

నవతెలంగాణ-బాల్కొండ
రైతులు తమ ఆలోచన, సరికొత్త ప్రయోగాల ద్వారా వ్యవసాయ రంగం లో రాణిస్తున్నారు. వ్యవసాయ రంగంలోనే కాకుండా తమ ఇంటి పరిసరాల లో నాటిన చెట్లను వినూత్న ఆలోచనతో కాపాడుతున్నారు. మండల పరిధిలో ని జలాల్ పూర్ గ్రామంలో కుంట లక్ష్మణ్ అనే రైతు తన ఇంటి ముందున్న చెట్లను పశువుల బారి నుండి కాపాడడానికి ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న తన ట్రాక్టర్ కేజ్వీల్‌లను చెట్లకు రక్షణ కవచంగా ఏర్పాటు చేశారు. ఈ చెట్ల సంరక్షణకు ఎన్నిసార్లు ట్రీగార్డ్ లు ఏర్పాటు చేసిన పశువులు ధ్వంసం చేస్తున్నాయని, అందుకే ఇలా కేజ్వీల్‌లను ఉపయోగిస్తున్నానని లక్ష్మణ్ తెలిపారు. ఈ గ్రామంలో కొందరు రైతులు ఈ పద్ధతినే అనుసరిస్తున్నారు. చెట్లను సంరక్షించుట కోసం తమ కెజ్వీల్‌లను ఇలా ఉపయోగించడం ద్వారా ఈ గ్రామంలోనీ రైతులను పలువురు ప్రశంసిస్తున్నారు.

ప్రారంభోత్సవానికి ముస్తాబైన జిపి భవనం



బిక్నెల్లి గ్రామంలో నిర్మించిన జీపీ భవనం

నవతెలంగాణ-బోధన్
బోధన్ మండలంలో కొత్తగా ఏర్పడిన నూతన గ్రామపంచాయతీ అయిన మారుమూల గ్రామం బిక్నెల్లి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మించింది. ఐదు సంవత్సరాల పాటు ఒక చిన్న గదిలో గ్రామపంచాయతీ ఏర్పాటు చేసి పాలన కొనసాగించారు. దాంతో సమావేశాలు ఏర్పాటు చేయాలన్న పాలకవర్గానికి ఇబ్బందులు ఎదురయ్యాయి ప్రస్తుతం ప్రభుత్వం 20 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మించడంతో గ్రామస్తులకు ఇబ్బందులు తొలిగాయి. త్వరలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-సిరికొండ
గిరిజన బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఫిబ్రవరి 15న ఐచ్ఛిక సెలవు ప్రకటించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ పద్మ మధన్, కాంగ్రెస్ నాయకులు దేవేందర్, విడిసి అధ్యక్షులు రాములు నాయక్ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో తండ గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నిన్న అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఎమ్మెల్యేలు బాలు నాయక్, రాందాస్ నాయక్, డా.మురళి నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ ఫిబ్రవరి 15న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున ఐచ్ఛిక సెలవు దినంగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారని చెప్పారు. బంజార హిల్స్‌లో వచ్చే జయంతి నాటికి సేవలాల్ మహారాజ్ విగ్రహ స్థాపన జరుగుతుందని, దేశంలో 10 కోట్ల జనాభా కలిగిన లంబాడీలు మాట్లాడే గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్లో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తామని, త్వరలోనే తండా, గూడెం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని. సేవాలాల్ మహారాజ్ రూపాన్ని నాణెం పై ముద్రించడానికి సిఫారసు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందని ప్రభుత్వం పక్షాన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలియజేశారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, ఎమ్మెల్యేలకు, రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన లంబాడి జాతి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏమజి నాయక్,సురేష్ నాయక్,శ్రీనివాస్ నాయక్,గోవింద్ నాయక్,వస్యనాయక్,శేకర్ నాయక్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న నిజాంసాగర్ కెనాల్

- చేపలు, కోళ్ల వ్యర్థాలతో పేరుకున్న చెత్త
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు



నవతెలంగాణ-ఆర్మూర్
నిజాంసాగర్ కాలువలో మురుగు వరద పారుతుంది.. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి చివరి ఆయకట్టు అయిన ఆర్మూర్, వేల్పూర్ మండలాల్లోని పంటల సాగుకు నీరు వస్తుంది. కెనాల్‌లో ఎక్కడపడితే అక్కడే చెత్త పేరుకుపోయి కంపు కొడుతుంది. చేపల, కోళ్ల వ్యర్థాలను ఈ కెనాల్ లో పడేయడంతో దుర్గంధ భరిత వాసనతో ఇక్కడి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ఆయకట్టులోని చెరువులకు నింపేందుకు నీటిని వదిలితే కెనాల్‌లోని మురుగంత చెరువుల్లోకి చేరి కలుషితమవుతుంది .. తద్వారా చెరువుల్లోని జీవరాసులు మరణించే ప్రమాదం ఉంది.

వ్యాధుల బారిన పడే అవకాశం..
మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి పాత గ్రామపంచా యతీ భవనం(బస్తీ దవాఖాన) పక్కన నుండి నిజాంసాగర్ కెనాల్ ఉంటుంది. కెనాల్ మొత్తం మురుగు వ్యర్థాలతో పేరుకు పోతుంది. వివిధ పనుల కోసం ఇక్కడకు వచ్చే ప్రజలకు దుర్వాసన వెదజల్లుతుంది. కెనాల్‌లో పేరుకుపోయిన మురుగు నీటితో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు స్పందించాలి..
నిజాంసాగర్ కెనాల్‌లో మురుగునీరు కలవకుండా సంబంధిత నాయకులు, ఇరిగేషన్ అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో బస్తీ దవాఖాన పక్కన ఉన్న కెనాల్‌లోని మురుగుతో వ్యర్థ పదార్థాలతో వచ్చే దుర్వాసనతో ప్రజల ఆరోగ్యం దెబ్బతినడం ఖాయంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిజాంసాగర్ కెనాల్‌లో మురికినీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మురుగు నీరు కలువకుండా చేయాలి..



నిజంసాగర్ కెనాల్‌లో వచ్చే నీటితో కొన్నేళ్లుగా పరిసరాల్లోని చెరువులను అధికారులు నింపుతున్నారు. కెనాల్‌లో మురుగు వ్యర్థాలతో నిండిపోతుంది. గోవింద్‌పేట్ వెళ్లే దారిలో కెనాల్ మురికి కూపంలా తయారయింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి కెనాల్లో మురుగు కలవకుండా, ప్రజలు వ్యర్థాలు వేయకుండా చూడాలి.
ఈశ్వర్, స్థానికుడు.

బండి సంజయ్‌ను ఎంపీగా గెలిపిద్దాం

- ప్రజాహిత యాత్రలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



ప్రజాహిత యాత్రలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, బండి జంజయ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
మోడీ మళ్ళీ ప్రధాన మంత్రి కావాలని, మన కరీంనగర్ ఛత్రపతి అయిన బండి సంజయ్ అన్న ఎంపీగా గెలుపించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తలపెట్టిన ప్రజాహిత యాత్రలో కరీంన గర్ పార్లమెంట్ ఇంచార్జ్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆదివారం పాల్గొని మాట్లాడా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్యకర్తల్లో కనపడు తున్న జోష్ చుస్తే సంజయ్ అన్న గెలిచిన తరువాత చేసుకునే విజయోత్సవం సంబరంలా కనపడుతుందని అన్నారు. ఇంకోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వంపై మళ్ళోక "సారి కరీంనగర్ గడ్డపై బిజెపి జెండా" అనే నినాదంతో అందరం పనిచేయాలని తెలిపారు. అక్కడ మోడీ చార్ సౌ పక్కా అంటున్నారని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు డక్కా ఇవ్వడం పక్కా అంటున్నారని తెలిపారు. దేశంలో అవినీతి మచ్చ లేని ప్రభుత్వాన్ని మోడీ నడుపుతు న్నారని, రైతులకు ఏడాదికి అరు వేల రూపాయలు ఇస్తు న్నాడని, సబ్సిడి కింద యూరియా బస్తాలు ఇస్తున్నారని, పాడికి గిట్టుబాటు ధర పెంచాడని, కరోనా కాలం నుండి ఉచ్చితంగా రేషన్ ఇస్తున్నాడని, కరోనా సమయంలో 140 కోట్ల మంది ప్రజలకు ఉచ్చితంగా టీకాలు వేయించాడని తెలిపారు. కోట్లాది మందికి స్వచ్ఛ భారత్ పథకం కింద మరుగుదొడ్లు కట్టించాడని, మహిళలకు ఉచ్చితంగా గ్యాస్ సిలిండర్లు అందించారని, మేకిన్ ఇండియా పేరుతో స్వదేశీ ఉత్పత్తిని పెంపొందించి దేశంలో ఉండే కోట్లాది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని, ముద్ర రుణాల పేరుతో వేల కోట్ల రూపాయలు అందించి గ్రామీణ పరిశ్రమలకు చేయూత అందించారని తెలిపారు. అగ్రదేశాలుగా పేరు పొందిన అమెరికా ,చైనా, రష్యా వంటి దేశాలకు ఏమాత్రం తీసిపోకుండా భారత దేశ రక్షణ వ్యవస్థను పటిష్ఠం చేశారని, పదవ స్థానంలో ఉన్న భారత ఆర్థికస్థితిని మెరుగు పరిచి నేడు ఐదవ స్థానంలో నిలబెట్టాడని, రామామందిర నిర్మాణం పూర్తి చేశారని అన్నారు. సాధించవలసిన విజయాలు అనేకం ఉన్నాయని, వీటన్నింటినీ సాధించి భారత్ విశ్వాగురువుగా ఎదగాలి అంటే భారతీయ జనతా పార్టీ మల్లొక్కసారి దేశంలో అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, కాబట్టి ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

డిసిసి అధ్యక్షున్ని కలిసిన మండల అధ్యక్షుడు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట రవి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. మానాల మోహన్‌రెడ్డి ఐదు సంవత్సరాల పదవి కాలాన్ని పూర్తిచేసుకుని ఆరవ సంవత్సరంలోకి అడుగుతున్న శుభ సందర్భంగా ఆయనను కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సుంకేట రవి సత్కరించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో మానాల మోహన్‌రెడ్డి కృషిని ఈ సందర్భంగా సుంకేట రవి కొనియాడారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా నాయకులు అబ్దుల్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జెడ్పీ చైర్మన్ డీ. విఠల్ రావు



శ్రమదానం చేస్తున్న జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ-మాక్లూర్
ప్రతి ఒక్కరూ గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా జెడ్పీ చైర్మన్ డీ. విఠల్ రావు తెలిపారు. ఆదివారం మండలంలోని మాందాపూర్ గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, డ్రైనేజీలలో మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, తాగు నీరు కలుషితం కాకుండా ట్యాంక్‌లను శుభ్రపరుచుకోవాలని గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు సైతం తమ ఇంటిచుట్టూ శుభ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. అనంతరం మండలంలోని ముల్లంగి, బొంకన్ పల్లి గ్రామాల లిఫ్ట్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిరణ్ దేశ్ పాండే, ఎంపీడీఓ క్రాంతి, మాజీ సర్పంచ్ సులోచన, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పంచాయతీ సిబ్బంది, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పీవీకి భారతరత్న ఇవ్వడం సంతోషకరం

- ఓసి సంక్షేమ సంఘం



మాట్లాడుతున్న బీసీ సంఘం సభ్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్
ఆర్థిక సంస్కరణల పితామహుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, భారత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకి భారత ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇవ్వడం గర్వించదగ్గ విషయమని ఓసి సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కేంద్ర ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్నట పోస్టల్ స్టాంప్ ని కూడా త్వరలో విడుదల చేయాలని గుర్తు చేశారు. పీవీ నరసింహారావు కోసం చిరస్మరణీయం ఉండే విధంగా గుర్తింపు నివ్వాలని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి కొలవి అనిల్ కుమార్, జిల్లా నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గూపన్‌పల్లి పాఠశాలలో స్టూడెంట్ క్యాబినెట్ ఎన్నికలు



మాట్లాడుతున్న శకుంతలాదేవి

నవతెలంగాణ-నిజామాబాద్
ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమైనవని, ఓటు హక్కుపై అవగాహన విద్యార్థులు పాఠశాల వయసులోనే పెంపొందించుకోవాలని గూపన్ పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శకుంతలాదేవి అన్నారు. పాఠశాలలో స్టూడెంట్ క్యాబినెట్ ఎన్నుకోవడానికి ఎన్నికల ప్రక్రియను నిర్వహించి ఆమె మాట్లాడారు. నిజాయితీగల నాయకులను ఎన్నుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించడం పాఠశాల బాధ్యత అని ఆమె అన్నారు. స్టూడెంట్ క్యాబినెట్‌లో ఎన్నికైన విద్యార్థులను ఆమె అభినందించారు. హెడ్ బాయిగా సాయికార్తీక్, డిప్యూటీగా అబ్దుల్ రెహమాన్, హెడ్ గర్ల్‌గా అనుష్క, డిప్యూటీగా అఖిల, డిసిప్లిన్ సెక్రెటరీగా హబీబ, డిప్యూటీగా కళ్యాణ్ రామ్, ఫుడ్ అండ్ వాటర్ సెక్రటరీగా సానియా, డిప్యూటీగా శ్రీకాంత్, కల్చరల్ అండ్ గేమ్స్ సెక్రటరీగా ఆసిఫా, డిప్యూటీగా భరత్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజులత, జయసాగర్, కృష్ణారెడ్డి, శ్రీరామ లక్ష్మణ్, నాయని అంజయ్య, ఉమాదేవి, ఘనపురం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

పంచముఖి మున్నూరుకాపు సంఘంలో శ్రమదానం

నవతెలంగాణ-నిజామాబాద్
పంచముఖి మున్నూరుకాపు సంఘం సభ్యులు, నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం నిర్వహించామని అధ్యక్ష, కార్యదర్శులు హరిదాసు సాయిరెడ్డి, కుల చారి సంతోష్ తెలిపారు. ఎల్లమ్మ ఆలయం పరిసరాలు, వినాయక్ నగర్‌లో శ్రమదానం చేశామని అన్నారు. తీరిక సమయంలో ప్రతి ఒక్కరూ శ్రమదానం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి యేల్మల శంకర్, గౌరవ అధ్యక్షులు బొబ్బిలి కిషన్, బంటు గంగాధర్, ముఖ్య సలహాదారులు ఆకుల శ్రీశైలం, పెద్ద కాపు హరిదాసు మారుతి, దారం పోతన్న, ఉపాధ్యక్షులు నాగుర్ల ధర్మేందర్, కార్యనిర్వాహణ కార్యదర్శి కర్క రమేష్, ప్రచార కార్యదర్శులు ముద్దం ఆంజనేయులు, సోమిరెడ్డి జగదీష్, కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వ్యతిరేకతను చాటుకుంది

- యూపీఎఫ్



మాట్లాడుతున్న యూపిఎఫ్ నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్
కాంగ్రెస్ ప్రభుత్వం తన బీసీ వ్యతిరేకతను బడ్జెట్ ద్వారా చాటుకుందని యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ రావు ధ్వజమెత్తారు. మధ్యంతర బడ్జెట్ లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ చరిత్రలోనే బీసీ వ్యతిరేక విధానం ఉందని మరో సారి రుజువయ్యిందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గట్టు రామచందర్ రావుతో పాటు యూపీఎఫ్ నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు వేసిన బడ్జెట్ కన్నా ఇంట్లో భార్య భర్తలు వేసుకునే బడ్జెట్ మేలని విమర్శించారు. ఐదేళ్లలో బీసీలకు రూ. లక్ష కోట్లు కేటాయిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన డిక్లరేషన్ లో హామీ ఇచ్చిందని, కానీ ఈ సారి కేవలం రూ. 8వేల కోట్లు మాత్రమే కేటాయించారని ఎండగట్టారు. ఈ లెక్కన ఐదేళ్లలో కేవలం రూ 40 వేల కేటాయింపులే చేసే అవకాశం ఉందని, మిగితా రూ. 60 వేల కోట్లు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌ను ఒక టిష్యూ పేపర్ గా పక్కనపెట్టారని అన్నారు. బీసీ డిక్లరేషన్‌లో పొందుపరిచిన అన్ని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు నెలల్లో కులగణన పూర్తి చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని స్పష్టం చేశారు. కో-కన్వీనర్ తాదూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడమే ఒక కుట్ర అని ఆరోపించారు. బీసీలకు, ఎంబీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. బీసీలకు విపరీతమైన హామీలు ఇచ్చి ఇప్పుడు బడ్జెట్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అవహేళన చేసిందని మండిపడ్డారు. 14 బీసీ ఫెడరేషన్‌లకు గాను ఒక్కొక్క ఫెడరేషన్ కు ఎంత కేటాయించారో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఒక్కో ఫెడరేషన్‌కు ప్రత్యేక నిధులు కేటాయించిందని, ఇప్పుడు అలా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కో- కన్వీనర్ రాజారాం యాదవ్ మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే సబ్ ప్లాన్ కు ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఎప్పుడు ఏర్పాటు చేస్తారో ప్రకటించాలని స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో రూ.50 కోట్ల తో కన్వెన్షన్ సెంటర్ లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బడ్జెట్ లో ఆ అంశాన్ని ఎందుకు ప్రస్తావించలేదని అడిగారు. కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ కల్లిబొల్లి మాటలు చెప్పి బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగ్గిదా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల వ్యతిరేకతను మానుకోవాలని సూచించారు. బీసీలకు తొలి బడ్జెట్ లోనే అన్యాయం చేయడం దారుణమని అన్నారు.
బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ప్రేమ లేదని స్పష్టం చేశారు. సమావేశంలో యూపీఎఫ్ నాయకులు కోల శ్రీనివాస్, నాగేందర్ గౌడ్, ఆర్.వి మహేందర్ కుమార్, ఆలకుంట హరి, గీతా గౌడ్, ఏల్చల దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండలంలోని ధర్మారెడ్డి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపికైందని తాజా మాజీ సర్పంచ్ శ్రీధర్ గౌడ్ తెలిపారు. ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయడం వల్ల గ్రామంలో అదనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసే కార్యక్రమం ఆదివారం ప్రారంభించారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్, లైన్మెన్ మన్సూర్, సొసైటీ డైరెక్టర్ జయరాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మారెడ్డిలో గృహజ్యోతి వెరిఫికేషన్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో ఆదివారం గృహజ్యోతి పథకం వెరిఫికేషన్ ప్రారంభించినట్లు లైన్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేయబోయే గృహజ్యోతి లబ్ధిదారుల ఎంపిక వెరిఫికేషన్ ధర్మారెడ్డిలో ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన వారిని గుర్తించి నివేదిక ఉన్నత అధికారులకు పంపించానున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్‌గౌడ్ ట్రాన్స్కో సిబ్బంది ఉన్నారు.



వెరిఫికేషన్ చేస్తున్న లైన్ ఇన్‌స్పెక్టర్

'పొద్దు' తిరిగింది..

- 30 ఏండ్ల తర్వాత పొద్దుతిరుగుడు సాగు
- పంటమార్పిడిపై రైతుల ఆసక్తి

నవతెలంగాణ-జుక్కల్

జుక్కల్ మండలంలో నీటి వసతి అంతంతగా ఉండటంతో ఆరుతడి పంటల సాగుపైనే రైతులు ఆసక్తి చూపుతుంటారు. ఖరీఫ్ సీజన్‌లో పెసర, మినుము, సోయాతో పాటు సంవత్సకాలం పంటలైన పత్తి , కందులు, మిరప, ఇతర పంటలు సాగుచేస్తుం టారు. ఇక రబీలో పెద్ద తెల్ల జొన్న, మొక్కజొన్న పంటలు సాంప్రదాయంగా సాగుచేస్తుంటారు. ఏండ్లుగా ఒకే రకమైన పంటను సాగుచేస్తుంటంతో భూసారం తగ్గి, పంటలకు చీడపీడల బెడద పెరిగి దిగుబడి క్రమంగా తగ్గుతుంది. దీంతో వ్యవసాయాధికారుల సూచనల మేరకు పంటమార్పిడి చేసేందుకు పలువురు రైతులు మొగ్గు చూపారు. దీంతో జుక్కల్ మండలంలో పలు చోట్ల పొద్దుతిరుగుడు పంట కనువిందు చేస్తుంది. దాదాపు 30 ఏండ్ల తర్వాత ఈ పంట కనిపిస్తున్నట్టు స్థానికులు పేర్కొంటున్నారు.



కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలో39 వేల 7 వందల ఎకరాలపై చిలుకు విస్తీర్ణంలో పంటలు సాగవుతుంటాయి. కౌలాస్ నాళా ప్రాజెక్ట్ కింద ఆయకట్టు సుమారుగా 12వందల ఎకరాల్లో మాత్రమే వరి సాగుచేస్తుంటారు. మిగతా ప్రాంతానికి సాగునీటి వసతి లేకపోవడంతో ఆరుతడి పంటలను ఎక్కువగా సాగు చేస్తుంటారు. బోరుబావుల ఆధారంగా సీజన్‌కు తగ్గట్టు పంటలను సాగు చేస్తుంటారు. జుక్కల్ ప్రాంతంలో ఖరీఫ్ సీజన్‌లో పెసర, మినుము, సోయాతో పాటు సంవత్సకాలం పంటలైన పత్తి, కందులు, మిరప, ఇతర పంటలు రేగ్యులర్‌గా పండిస్తారు, రబీ సీజన్‌లో పెద్ద తెల్లజొన్న, మొక్కజొన్నసాగుచేస్తుంటారు.

తగ్గుతున్న భూసారం.. చీడపీడల బెడద

ఎండ్ల కొద్ది ఒకే రకమైన పంటలను సాగు చేయడం వలన భూమిలో సాంద్రత తగ్గి సూక్ష్మ పోషక పదార్థాలు లోపం కలుగుతోంది. రసాయన ఎరువులు అధిక మోతాదులో వాడాల్సి వస్తుంది. దీంతో ఎడాదికేడాది పంట దిగుబడి తగ్గుతుంది. చీడపురుగులు భూమి అడుగుబాగంలో దాక్కోవడం, వేసిన పంటనే ప్రతి ఎడాదీ మళ్లీ అదేపంటగా వేస్తుండటంతో దిగుబడి కూడా అంతంతంగా వస్తుంది. ఈ నేపథ్యంలో కొన్నేండ్లుగా వ్యవసాయ శాఖ గ్రామాలలో రైతులతో అవగాహన సమావేశాలు నిర్వహిస్తూ పంటమార్పిడి వల్ల ఉపయోగాలను వెల్లడిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో పంటల మార్పిడికి రైతులు శ్రీకారం చుట్టారు. దీంతో వ్యవసాయాధికారుల శ్రమ ఫలించినట్టయింది.

30 ఏండ్ల తర్వాత పొద్దుతిరుగుడు సాగు..

పంటమార్పిడి చేపట్టాలని వ్యవసాయాధికారుల సూచనలతో రైతులు సైతం పాటించేందుకు ముందుకు వచ్చారు. ముప్పై ఎండ్ల తరువాత రైతులు పొద్దుతిరుగుడు పంటను సాగు చేస్తున్నారు. పొద్దుతిరుగుడు పంట కనువిందు చేస్తుండటంతో స్థానికులు అబ్బురపడుతున్నారు. ఏండ్ల తర్వాత పొద్దుతిరుగుడు పంట కనిపిస్తున్నట్టు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధిక దిగుబడికి సేంద్రియ ఎరవులపైన దృష్టి సారిస్తు, పంట పొలాలలో చెరువు మట్టి వేస్తు పంటల దిగుబడికి అధిక మొత్తం సాధించేందుకు రైతులు శ్రమిస్తున్నారు.

హంగర్గలో సాగవుతున్న పొద్దుతిరుగుడు



ప్రశాంతంగా గురుకులాల ప్రవేశ పరీక్ష



కాలేజీ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రుల ఎదురుచూపులు

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (మర్కల్) కామరెడ్డి నందు 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష చాలా ప్రశాంతంగా నిర్వహించినట్టు డాక్టర్ వి రాధిక తెలిపారు. కళాశాలకు సెంటర్ కోడ్ 243011, ఈ సెంటర్‌కు మొత్తం 384 మంది విద్యార్థులు హాజరు కావలిసి ఉండగా 362 మంది విద్యార్థులు హాజరయ్యారు. 94 శాతం విద్యార్థులు పరీక్ష రాశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. వి.రాధిక ఆదివారం తెలిపారు.

స్వచ్ఛ కార్యక్రమాలు



మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

నవతెలంగాణ-బిచ్కుంద

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా మండలంలోని రాజుల్ల గ్రామపంచాయతీలో ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఏర్పాటుచేసి జాతీయ సేవ పథకం స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో 4వ రోజు గ్రామంలోని నీటి తొట్టిలను శుభ్రం చేసి దోమలు నిల్వ ఉండకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లారు. హనుమాన్ మందిరం ప్రాంతంలో మొరం చల్లి పిచ్చి మొక్కలు తొలగించారు. మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద నీరు నిలవకుండా చదును చేశారు. గ్రామ ప్రధాన రహదారి అయిన సీసీ రోడ్డుపై ఉన్న మట్టి కుప్పలను తొలగించి శుభ్రం చేశారు. గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి గ్రామస్తులు వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సంజు, అశోక్, వాలంటీర్లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



బిల్డర్ రాజశేఖర్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-కోటగిరి

మండలంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం కిడ్స్ ఆధ్వర్యంలో 1974 నుంచి 2000 సంవత్సరం వరకు పాఠశాలలో విద్య ను అభ్యసించిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కిడ్స్ కమిటీ అధ్యక్షులు తాటి వీరేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆనాడు నుంచి నేటి వరకు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేసిన వారిని ఘనంగా సన్మానించారు. పాఠశాలలకు అభివృద్ధికి నిరంతరము పాటుపడుతున్న దాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 500 మంది విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. పూర్వ విద్యార్థి బిల్డర్ రాజశేఖర్ పాఠశాల అభివృద్ధికి మూడు లక్షల విరాళం అందజేశారు. పది లక్షల కార్పస్ ఫండ్ కింద పాఠశాలకి నిధులు సమకూర్చారు. ఒకరినొకరు పరిచయం చేసుకొని నాడు పాఠశాలలో జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కిడ్స్ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

త్రిలింగేశ్వర ఆలయం వద్ద షెడ్డు ఏర్పాటు



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని తాండూర్ గ్రామంలో గల శ్రీ లింగేశ్వర ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం వెంకంపల్లి గ్రామానికి చెందిన శ్రీ ఏలేటి సురేష్‌రెడ్డి షెడ్డు ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కొమ్మదత్తు తెలిపారు. ఆదివారం కొబ్బరికాయ కొట్టి షెడ్డు నిర్మాణం ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-ఏర్గట్ల

ఇటీవలే అనారోగ్య కారణాలతో మృతిచెందిన బాధిత కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరామర్శించారు. ఏర్గట్ల మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ గుల్లె లావణ్య భర్త గుల్లే గంగాధర్ చనిపోవడంతో ఆమె కుటుంబాన్ని, మాజీ సొసైటీ చైర్మన్ నెరేళ్ళ లింగారెడ్డి నాన్న చనిపోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. సోమ లింగారెడ్డి అత్తమ్మ చనిపోవడంతో ఆయన కుటుంబాన్ని, బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు మూడ్ గంగారాం చనిపోవడంతో బట్టాపూర్‌లో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం, ఎంపీపీ ఉపేంధర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, ఎంపీటీసీ జక్కని మధుసూదన్, ఏర్గట్ల పీఏసీఎస్ చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ అష్రఫ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊరు దాటకుండానే సమస్యలను పరిష్కరిస్తా

- ఫిర్యాదు పెట్టెలో సమస్య రాసి వేస్తే వారంలో పరిష్కారం చేస్తా
- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి
- ఎన్నికల సమయంలో చెప్పిన విధంగానే నడుచుకుంటానని వెల్లడి



ఫిర్యాదుల పెట్టెను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కామారెడ్డి/రాజంపేట్/మాచారెడ్డి

ప్రజలు గ్రామం దాటకుండానే వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేసేందుకు ప్రతి గ్రామంలో ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తున్నట్టు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తెలిపారు. ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా సమస్యను తమ గ్రామానికి వచ్చి పరిష్కరిస్తానని అందుకే ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఆదివారం కామారెడ్డి నియోజకవర్గంలో అన్ని మండలాల్లోని పలు గ్రామాల్లో ఆదివారం ఫిర్యాదు బాక్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలు తీర్చటం కోసమే ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు చేశామని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామం లో ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు. ఏ సమస్య ఉన్న కాగితం పై పూర్తిగా వివరాలను రాసి ఫోన్ నెంబర్ రాసి పెట్టెలో వేస్తే వారంలోగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, తాను అందుబాటులో ఉన్నా లేకున్నా ప్రజలకు ఇబ్బందులు పడవద్దు అనే పిర్యాదుల పెట్టే ఏర్పాటు అని అన్నారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

- పిడిఎస్‌యు



మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని కోరుతూ ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోనీ ఎస్టీ బాలుర వసతి గృహం ఎదుట నిరసన తెలిపారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సరిచంద్. దినేష్‌లు మాట్లాడుతూ.. నూతన రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్న ఈ సమావేశాలలో బడ్జెట్ కేటాయింపుల్లో ప్రభుత్వ విద్య బలోపేతం కొరకు విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యాను కాపాడాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. హాస్టల్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పించి మెస్ చార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి, పెండింగ్లో ఉన్న వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలనీ, కార్పొరేట్ విద్యా సంస్థలను రద్దు చేసి ఉన్న వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. నూతన జాతీయ విద్యా విధానం 2020 నిలిపివేస్తూ అసెంబ్లీ తీర్మానం చేయాలన్నారు. విద్యాసంస్థలల్లో మతబోధనలపై కఠిన చర్యలు తీసుకోవాలనీ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. సమావేశంలో అరున్, గణేష్, అర్జున్, సిద్దు, రాజు తదితరులు పాల్గొన్నారు.

దోమల బెడద

- పరిసరాల్లో ఎక్కడి చెత్త అక్కడే
- విజృంభిస్తున్న మలేరియా టైఫాయిడ్

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలో దోమల విజృంభిస్తున్నాయి. పరిసరాల్లో పరిశుభ్రత లేకపోవడంతో రాత్రి వేళల్లో తమ ప్రతాపం చూపిస్తున్నాయి. దీంతో పలువురు మలేరియా, టైఫాయిడ్‌ల భారినపడుతున్నారు.

నిజాంసాగర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడ దర్శనమిస్తుంది. దీంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. రాత్రి సమయంలో కరెంటు పోయిందంటే చాలు విపరీతంగా దోమలు కుట్టు తున్నాయని పలువురు వాపోతున్నారు. పారిశుధ్య వారోత్స వాలు చేపడుతున్నా.. తమ గ్రామాల్లో మాత్రం ఎక్కడి చెత్త అక్కడే ఉన్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు. ఏ ఒక్క గ్రామ ము లో కూడా శానిటేషన్, దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాలతో దోమల మందు పిచికారి చేపట్టడంలో పూర్తిగా విఫలం అవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

మండల సర్వ సభ సమావేశాలలో అన్ని రకాల శానిటేషన్ పనులు చేపడుతున్నట్టు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని.. అయినా అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పలువురు టైఫాయిడ్, మలేరియా బారిన పడి ప్రయివేటు ఆస్పత్రులను ఆశ్రయించి చికిత్స పొందుతున్నారు.



కాలువలో పేరుకుపోయిన మురుగు



ఎక్కడి చెత్త అక్కడే

ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటున్నాం
మెడికల్ ఆఫీసర్ రోహిత్



ఇప్పటి వరకు నిజాంసాగర్ మండలానికి సంబంధించి ఎలాంటి మలేరియా గానీ టైఫాయుడు జ్వరాలు నమోదు కాలేవు. కొన్ని గ్రామాలలో ముందు జాగ్రత్తగా మెడికల్ క్యాంపు వేసి శాంపిల్స్ సేకరించి పంపుతున్నాము. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాము. ఇటీవల కూడా కోమలంచ గ్రామంలో మెడికల్ క్యాంప్ లో భాగంగా జ్వరాలు వచ్చిన అందరికీ మందులు ఇచ్చాం. కొందరి పేషంట్ రక్తనమూనాలు సేకరించాం. రిపోర్టులు రాగానే అందుకు తగ్గ వైద్యం అందించేందుకు చర్యలు చేపడతాం.

మాదకద్రవ్యాలు అమ్మితే చర్యలు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో మాదకద్రవ్యాల కేసుల పరిశోధన, నిందితులపై కఠిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా పోలీసు అధికారులకు, రైటర్లకు ఎ.రంగధం, డి.ఎస్.పి కస్టమ్స్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్‌డిపిఎస్ యాక్ట్‌లో ప్రథమ సమాచార నివేదిక నుంచి నిందితులపై అభియోగ పత్రం వేసేంతవరకు చేయవలసిన విధి విధానాలు తీసుకోవలసిన జాగ్రత్తలపై పూర్తిగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాలను నిర్మూలించేందుకు చేస్తున్న కృషిలో పోలీస్ శాఖ పాత్ర అతి ముఖ్యమైనదన్నారు.



మాట్లాడుతున్న పోలీస్ అధికారులు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు ఎవరైనా తీసుకున్న, కలిగి ఉన్న, అమ్మకాలు, కొనుగోలు, రవాణా చేసిన వారిపై చట్టరీత్యా కఠినాతి కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టి నిషేధిత పదార్థాల విషయంలో ఎవరైనా పోలీసు వారికి సమాచారం అందించవచ్చని వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె. నరసింహారెడ్డి, డిఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్‌స్టేషన్ సిఐ, డిఎస్పీ ఆఫీసుల రైటర్‌లు పాల్గొన్నారు.

రోడ్డు దాటేదెలా?

- 2 కిలోమీటర్‌లు నడవాల్సిందే

నవతెలంగాణ-సదాశివనగర్



మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో బ్రిడ్జీ పనులు కొనసాగుతున్నాయి. రొడ్డు పనులు కొనసాగడం సరే, ప్రజల రోడ్డు నుంచి దాటడం ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు రోడ్డు దాటి అవతల వైపు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. నిబంధనలు గాలికి వదిలి వారికి నచ్చిన విధంగా పనులు కొనసాగిస్తున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో గుంతలలో ఎంతో మంది పడ్డట్టు పలువురు ప్రయిణికులు నవతెలంగాణకు తెలిపారు. రోడ్డు దాటడంలో ప్రయాణికులు నాన ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ప్రతిరోజు వేల మంది రోడ్డు దాటుతుంటారు. ఈ రోడ్డు గుండా మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు ప్రయాణిస్తుంటారు. కానీ ప్రాయిణికులు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టించుకునే నాథుడే కరువైయ్యారని స్థానికులు పేర్కొంటున్నారు. కనీసం ప్రయాణికులు దాటడానికి ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. అటు పక్క బస్సులు దిగి ఇటు వచ్చేందుకు అవకాశం లేకుండా పోవడంతో చుట్టూరా 2 కిలోమీటర్‌లు తిరిగి రావాల్సి వస్తుందని వాపోతున్నారు. వృద్దులు, వికలాంగులు, పిల్లలు ఎలా నడుస్తారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డు దాటే ప్రయాణికులకు దారి ఏర్పాటు చేయలని కోరుతున్నారు.

పుస్తే, మెట్టెల వితరణ

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని పోతాయిపల్లి గ్రామంలో వెల్బుల బాలమణి అనే అమ్మాయి వివాహానికి ఎండ్రియల్ గ్రామానికి చెందిన సుజిత కృష్ణకర్‌రావు, ఉపాధ్యాయ దంపతులు పుస్తె మెట్టెలను ఆదివారం అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వేల్పుల బాలమని విద్యాభ్యాసంలో ఆమెకు చేయుతనందించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. ఒక ఆడపడుచు వివాహానికి పుస్తే మెట్టలను అందించే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కన్‌కల్ స్వామి రెడ్డి, ఉపాధ్యాయులు సుధాకర్ రావు, ఆకుల ప్రవీణ్, సంద బాలయ్య బీజేవైఎం అనిల్, యాదగిరి, అల్లూరి, కోల రాజశేఖర్, శంకర్, అనిల్, మనోహర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



హౌసింగ్ సొసైటీలోని ఆర్చ్‌లను కూలగొట్టడం సరికాదు



నవతెలంగాణ-కంఠేశ్వర్

గచ్చిబౌలి టిఎన్‌జిఓఎస్ హౌసింగ్ సొసైటీ లోని ఆర్చ్ లను కొందరు ఉద్యోగుల వ్యతిరేకులు కూలగొట్టడాన్ని టిఎన్‌జిఓఎస్ నిజామాబాద్ జిల్లా పక్షాన, జిల్లా అధ్యక్షులు అలుక కిషన్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ ఆదివారం తీవ్రంగా ఖండించారు. 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉద్యోగులకు హైదరాబాద్ గచ్చిబౌలి నందు ఇండ్ల స్థలాలను కేటాయించి శంకుస్థాపన చేశారని తెలిపారు. టిఎన్‌జిఓఎస్ సొసైటీ చైర్మన్ సత్యనారాయణ గౌడ్‌ని సభ్యులపై చేసే నిరాధారమైన ఆరోపణలను నమ్మవద్దని, అవన్నీ అసత్యాలనీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం సొసైటీ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు.

కేబిఎ క్లబ్ అధ్యక్షునిగా పవన్



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్‌పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్(కేబీఏ) క్లబ్ అధ్యక్షుడిగా చిలువేరి పవన్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం కమ్మర్‌పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఎన్నికలలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ప్రోటీన్ స్పీకర్ లుక్క గంగాధర్ తెలిపారు. నూతన అధ్యక్షులుగా చిలువేరి పవన్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా జోగా గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా గణపురం రవి, కోశాధికారిగా చింత ప్రదీప్, సహాయ కార్యదర్శిగా సుంకేట రమేష్‌లను ఇతర సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేబీఏ క్లబ్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. క్లబ్ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. కమ్మర్‌పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన క్లబ్ కార్యవర్గ సభ్యులతో ప్రోటీన్ స్పీకర్ లుక్క గంగాధర్ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఓపెన్ స్టేట్ స్కేటింగ్‌లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ



నవతెలంగాణ-డిచ్‌పల్లి

హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఓపెన్ స్టేట్ స్కేటింగ్ గర్ల్ కాంపిటీషన్లో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకున్నారు. ఫస్ట్ ప్లేస్ ఎం.సహస్ర నిజామాబాద్, సెకండ్ ప్లేస్ వై. మనోజ్ఞ సెవెంత్ బెటాలియన్ పోలీస్ క్యాంప్ డిచ్ పల్లి, థర్డ్ ప్లేస్ ఆర్. మనస్విని నిజామాబాద్ ఉన్నారు.

సేవాలాల్ కమిటీ సభ్యులకు పోలీసుల నోటీసులు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్ పల్లి గ్రామంలో గల సర్వే నెంబర్ 728/20 భూమి విషయం హైకోర్టు కేసు పెండింగ్‌లో ఉన్నందున గతంలో సేవాలల్ కమిటీ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పలువురిపై కేసులు నమోదయ్యాయి. ఈ సారి సేవాలల్ జయంతి సందర్భంగా ఎటువంటి అల్లర్లు, ప్రశాంతతకు భంగం కలిగించే చర్యలు జరగకూడదని ముందు జాగ్రత్త చర్యగా నోటీసులను అందజేసినట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, ఇంచార్జీ ఎస్సై మనోజ్ కుమార్ వివరించారు.

16న ఆటో, క్యాబ్ మోటర్ రవాణా బంద్



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈనెల 16న ఆటో,క్యాబ్ మోటార్ రవాణా బంద్‌కు పిలుపునిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మోటార్ ట్రాన్స్ పోర్ట్ వెహికల్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య తెలిపారు. ఆదివారం నిజామాబాద్ నగరంలో బంద్ పోస్టర్‌లను ఆవిష్కరించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాకుండానే ఆటో డ్రైవర్ల బతుకులు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్‌తో ఆటో డ్రైవర్లు, యజమానులు స్వచ్ఛందంగా పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు బచ్చల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మోహిన్ అహ్మద్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ షేక్ రఫీక్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ షాదుల్ పాషా, జాయింట్ సెక్రటరీ నల్ల కిషన్, ఆర్గనైజర్ భాస్కర్, పట్టణ అధ్యక్షుడు దొడ్ల సాయిలు ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ జబ్బర్ ఉపాధ్యక్షులు షేక్ నబి అడ్వైజర్ షేక్ మోయిస్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రవాసులకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయండి



నవతెలంగాణ-ఆర్మూర్

ప్రవాస భారతీయుల హక్కుల సంక్షేమ వేదిక నాయకులు కోటపాటి నరసింహ నాయుడు ఆదివారం మంత్రి శ్రీధర్ బాబును కలిశారు.

హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఆయన కార్యాలయంలో కలిసి' ప్రవాసుల కోసం ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని, దాని విధి విధానాలు ఏ విధంగా ఉండాలో వివరించి సమగ్ర నివేదికను సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు త్వరలో ఎన్నారైల కార్మికుల సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సమగ్ర నివేదిక రూపొందించాల్సిందిగా మంత్రి కార్యదర్శికి ఆదేశాలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పదవి బాధ్యతలను చేపట్టిన శ్రీధర్ బాబును సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటుందని, ఎన్నారై పాలసీ ద్వారా గల్ఫ్ కార్మికులకు అతి త్వరలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి తీపి కబురు చెబుతామని మంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు.

ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే



పూజలు న్విహిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదివారం పట్టణంలోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహాది ,ఇతర శుభకార్యాలలో పాల్గొన్నారు.. మండలంలోని గోవింద్ పెట్ గ్రామంలో బండమీది సుభాష్ నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజ్ కుమార్ ,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, వీడీసీ అధ్యక్షులు లింగారెడ్డి,, శీలం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌లో డిజిటల్ కంప్యూటర్ విద్య

- ట్రిపుల్ ఐటీ, ఎన్ఎంఎస్‌లో సీట్లు
- ఏడాదికి 200 మంది విద్యార్థుల చేరిక
- ఇంటర్‌లో కూడా విజయాలే
- అంబం(ఆర్) మోడల్‌స్కూల్ ప్రత్యేకత

నవతెలంగాణ-వర్ని

రుద్రూర్ మండలం అంబం (ఆర్) గ్రామ పరిధిలో కోటయ్య క్యాంప్ లో గల మోడల్ (ఆదర్శ) పాఠశాల అంటే చాలు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించడాని పరుగులు తీస్తున్నారు. ఇందుకు ఆదర్శ పాఠశాలలో విద్య బోధన ఉత్తమంగా ఉండటమే. ఆంగ్ల మాద్యమంలో చదవటానికి అంబం మోడల్ పాఠశాల వేదికగా మారింది. దీంతో ఇందులో చేరటానికి గ్రామీణ దూర ప్రాంత విద్యార్థుల ఆసక్తి చూపుతున్నారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కార్పొరేట్ స్థాయి విద్యను పొండటానికి ప్రభుత్వం 2013న మోడల్ పాఠశాలలను ఏర్పాటు చేసింది. ఈ స్కూల్‌లో 6 తరగతి నుంచి 10 తరగతి వరకు 2023-24 ఏడాదికి నోటిపకేషన్‌ను విడుదల చేసింది.

ఉమ్మడి మండలంలో ఒకే మోడల్..

ఉమ్మడి మండలంలో వర్ని, రుద్రూర్, చందూర్, మోస్రా మండలాలకు మధ్యలో ఒకే మోడల్ స్కూల్ ఉండటంతో అన్ని గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలలోనే చేరుతున్నారు. ఇక్కడ ప్రవేశాలు రోస్టర్ పద్ధతిలో నిర్వహిస్తారు. ఎస్సీ విద్యార్థులకు 15శాతం, ఎస్టీ విద్యార్థుల 6శాతం, బిసి విద్యార్థులకు 29 శాతం ఉంటాయి. బిసి విభాగంలో కేటగిరిల ప్రకారం ఓపెన్ కేటగిరిలో 50శాతం పూర్తి చేస్తారు. దరఖాస్తు చేసుకొనే విద్యార్థులు ఆన్ లైన్‌లోఃఒఒ. ఎర్వశ్రీఖఅస్త్రుఖఖ. +శీడ్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. అందుకు ఆధార్ కార్డు, బోనఫైడ్, టీసి, కుల, ఆదాయ సర్టిఫికెట్ అవసరం ఉంటుంది.

పరీక్ష విధానం ఇలా..

పరీక్ష అబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. అన్ని మల్టీపుల్ ప్రశ్నలే ఇస్తారు. 100 మార్కుల పేపర్ ఉంటుంది. ఒకొక్క ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. 6వ తరగతి విద్యార్థులకు 5 వ తరగతి సబ్జెక్ట్ ఇంగ్లీష్, గణితం, సైన్స్, సోషల్, తెలుగు సబ్జెక్ట నుంచే ప్రశ్నలు ఇస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకొనే విద్యార్థులు ఆదర్శ పాఠశాలలో విద్యను పొందేందుకు ఖాళీల భర్తీకీ ఫిబ్రవరి 22 లోగా దరఖాస్తు చేసుకోవాలి. బీసీలకు 200 రూపాయలు రుసుం చెల్లించాలి.ఇతరులకు 125 పీజు ఉంటుంది ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్షలు ఉంటాయి.

పాఠశాల ప్రత్యేకతలు..

6 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు విద్యార్థులకు ఎలాంటి రుసుం ఉండదు.

ఆంగ్ల మాధ్యమంలో నిష్టాతులైన బోధకులతో బోధన



పక్కా భవనంతో కూడిన విశాలమైన గదులు, విశాలమైన క్రీడా ప్రాంగణం ఉన్నాయి.

విద్యార్థులకు ప్రభుత్వంద్వారా ఉచిత యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు అందజేస్తారు.

సైన్స్, కంప్యూటర్ ల్యాబ్, ప్రొజక్టర్ రూమ్‌తో పాటు లైబ్రరి సదుపాయం. పౌష్టికమైన ఆహారం అందిస్తారు. ఆరవ తరగతి విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలు పొందేందుకు ప్రత్యేక శిక్షణ. పదవ తరగతి విద్యార్థులకు నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ (ఎన్‌టి ఎస్ఏ) ప్రత్యేక శిక్షణ తరగతులు నిట్, ఐఐటీ పరీక్షలకు సంసిద్ధం చేయటం. ఆట పాటలు సాంస్కృత కార్యక్రమాలకు ముఖ్య ప్రాధాన్యం ఇస్తారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి.

ఆదర్శ పాఠశాలల్లో సీట్ల భర్తీ కోసం స్థానిక మండల వాసులకు ప్రాధాన్యం ఉంటుంది. ఆరవ తరగతిలో పూర్తి సీట్లకు, ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పరిమిత మిగులు సీట్లుకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి. ఏమైనా సందేహాలు ఉంటే పాఠశాలలోని ఉపాధ్యాయులను సంప్రదించాలి. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చెప్పాడుతాం.

ప్రిన్సిపాల్ ఆలూరు నరేందర్

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-డిచ్‌పల్లి/ఎడపల్లి

తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల (బాలికల) పాఠశాల ధర్మారం-బి లో ఆదివారం టిఎస్‌డబ్ల్యూఆర్, టిటిడబ్ల్యూఆర్, టిఆర్ఈఐ, ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష కేంద్రానికి మొత్తం 480 మంది విద్యార్థులను అలాట్ చేయగ 449 మంది హాజరుకాగా 31 మంది హాజరు కాలేదని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ బి. సంగీత ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోని (7) సాంఘీక సంక్షేమ గురుకుల పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించగ మొత్తం 2904 మంది విద్యార్థులకు గాను 2746 (95.56శాతం) మంది ఈ పరీక్షకు హాజరు కాగా 158 (5.44శాతం) మంది గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లా మొత్తంలో ఈ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు.



డిచ్‌పల్లి: పరీక్షకు హాజరైన విద్యార్థులు



ఎడపల్లి: పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

ఎడపల్లి:మండలకేంద్ర శివారులోని తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాలలో, ఐదవ తరగతిలో అర్హత పరీక్ష ఆదివారం నిర్వహించారు. బాల బాలికల వద్ద హాల్ టికెట్, ఆధార్ కార్డును సిబ్బంది తనిఖీ చేశారు. అనంతరం బాల బాలికలను పరీక్షకు అనుమతించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన పరీక్ష ఒంటిగంటకు పూర్తయినట్లుపాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సువాసిని రెడ్డి తెలిపారు. 240 మంది బాల బాలికలు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోగా పరీక్షకు 227మంది మాత్రమే. హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్త్‌తో పాటు 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. ఎస్సై భూపెల్లి విక్రమ్ పరీక్ష కేంద్రాన్ని ఒకరికి రెండుసార్లు సందర్శించి అక్కడ సిబ్బందితో వాకాపు చేశారు. పరీక్ష.లు ప్రశాంతంగా జరిగేందుకు ఎడపల్లి ఎస్సై విక్రమ్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రంలో ఉపాధ్యాయులకు సహచర సిబ్బంది. ఉపాధ్యాయులకు తమ వంతు సహకారాన్ని అందించారు. ఏది ఏమైనా పనికి ఎడపల్లి గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి అర్హత ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ప్రిన్సిపల్ సుహాసిని రెడ్డి తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించక పోవడాన్ని నిరసిస్తూ పిడిఎస్యు ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను ఆదివారం పట్టణంలోని లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా. పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎం, నరేందర్. ఏరియా అధ్యక్షులు ఎల్, అనిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ విద్యారంగానికి 7.75 శాతం బడ్జెట్ కేటాయించడానికి అంటే అక్షరాల 21 వేల కోట్ల రూపాయలను కేటాయించడం సరికాదన్నారు. ఇప్పటికి కూడా సరైన వసతులు లేక సొంత భవనాలు లేక విద్యావ్యవస్థ సమస్యల నిలయంగా ఉందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా ఖూనీ చేస్తే అదే వ్యతిరేక విధానాలను రేవంత్ రెడ్డి సర్కారు కొనసాగించడం దురదృష్టకరమని అన్నారు. మరో మారు బడ్జెట్ని సమీక్షించుకొని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని, విద్యాశాఖ మంత్రిని తొందర్లో నియమించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దీపక్, కార్తీక్, సాయి కృష్ణ, జి శ్రీకాంత్, రాజశివ, చిన్ను చింటు, తదితరులు పాల్గొన్నారు.

కిడ్నాపర్లు అంటూ కలకలం.. పోలీసులకు అప్పగింత

నవతెలంగాణ-ఆర్మూర్/భీంగల్ రూరల్

పట్టణంలోని మామిడిపల్లి హనుమాన్ టెంపుల్ వెళ్లి దారిలో ఆదివారం ఇంటి వద్ద ఆడుకుంటున్న చిన్నారులను ఎత్తుకెళ్లేందుకు గుర్తుతెలియని వ్యక్తులు ఆటోలో రావడం కలవరం రేపింది. కిడ్నాప్ చేసేందుకు యత్నించగా స్థానికులు అప్రమత్తం కావడంతో పరారయ్యారు. పట్టణంలోని శాస్త్రి నగర్‌లో వాలీబాల్ ఆడుకుంటున్న వాలిక్, రిజ్వాన్, నబీర్ అనే చిన్నారులను ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించగా చుట్టుపక్కల, కాలనీ వాసులు గమనించి పట్టుకొని చితకబాది స్థానిక పోలీసులకు అప్పగించారు.





డిచ్‌పల్లి: అనుమానస్పదంగా తిరుగుతున్న వ్యక్తి, భీంగల్ రూరల్: గుర్తు తెలియని వ్యక్తిని పోలీసులకు అప్పగింత

గుర్తు తెలియని వ్యక్తిని బంధించిన గ్రామస్తులు

భీంగల్ రూరల్:మండలంలోని కుప్కల్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి రావడతో గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో పిల్లల కిడ్నాప్ విషయం తెలిసిందే. దీంతో ఆదివారం కుప్కాల్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తి గ్రామంలోరావడంతో గ్రామస్తులు భయాందోళనకు గురై ఆ వ్యక్తిని ఆ ఊరిలోని సెంటర్ పాయింట్ హనుమాన్ మందిరం వద్ద కశారు. పోలీసులకు తెలియజేయడంతో ఎస్ ఐ హరిబాబు వచ్చి గ్రామస్తులతో మాట్లాడారు. ఆ వ్యక్తిని స్టేషన్ కు తీసుకెళ్లారు.

గుర్తు తెలియని వ్యక్తి పోలీసులకు అప్పగింత

డిచ్‌పల్లి:డిచపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖిల్లా డిచ్ పల్లి గ్రామంలో అనుమానస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని ప్రజలు గుర్తించి దేహశుద్ధి చేసి వేంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. గ్రామానికి చేరుకున్న పోలీసులు వివరాలను అడిగి తెలుసుకుని పోలిస్ స్టేషన్‌కు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

గృహజ్యోతి పథకంపై అవగాహన



అవగాహన కల్పిస్తునన అధికారులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పట్టణంలో గృహ జ్యోతి అనుసంధాన కార్యక్రమాన్ని టిఎస్ఎన్పిడిసిఎల్ ఎస్ఈ ఆర్.రవీందర్ మల్యపూర్ తాండా, సారంగాపూర్, డిఈ ఆపరేషన్ వెంకటరమణ సుభాష్ నగర్, సంజీవయ్య కాలనీలో డీఈ కన్‌స్ట్రక్షన్, నోడల్ అధికారి ఎం.శ్రీనివాసరావు గృహ జ్యోతి కార్యక్రమాన్ని పరిశీలించారు. గృహ జ్యోతి పథకం అమలు కు రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, ప్రజా పాలన రసీదు, మొబైల్ నెంబర్ అనుసంధానం చేస్తున్నారా.. అని పర్యవేక్షణ చేశారు. విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. దుబ్బ, ఆదర్శనగర్, హమాల్వాడి, బంజారా భవన్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, ఎల్లమ్మ గుట్ట, పవర్ హౌస్, బాబన్ సహా పహాడ్, మాలపల్లి, న్యూ బ్యాంక్ కాలనీ, సుభాష్ నగర్, మారుతి నగర్, వినాయక నగర్, బోర్గం ప్రాంతలలో సంబంధిత విద్యుత్ సిబ్బంది ఏడిఈ చంద్రశేఖర్, వీరేశం, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ గంగారాం నాయక్, ఏఈలు డి.శ్రీనివాస్, గంగా శేఖర్, నగేష్ పాల్గొని, వినియోగ దారులకు రేషన్ కార్డు ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఎస్ఈ మాట్లాడుతూ విద్యుత్ అధికారులు సిబ్బంది వచ్చినప్పుడు, ఇంటి వద్ద లేకుంటే సంబంధిత ఏఈ ఆఫీసులో లేదా, అకౌంట్ ఆఫీసర్ ఆఫీసులో రేషన్ కార్డు నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, మొబైల్ నెంబరు, ప్రజాపాలన రసీదు నంబర్ ఇవి తెలుపాలని అన్నారు.

అన్ని రంగాల్లో ముందుకెళ్లాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు
- ప్రెసిడెన్సి ఉన్నత పాఠశాల 28వ వార్షికోత్సవం

నవతెలంగాణ-మోపాల్

ప్రెసిడెన్సి ఉన్నత పాఠశాల 28వ వార్షిక దినోత్సవ వేడుకలను భూమారెడ్డి కన్వెన్షన్ సెంటర్లు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, టాయ్ ప్రెసిడెంట్ రాజీవ్ దువా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ దువా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాలల్లో చేపట్టే ప్రతి కార్యక్రమంలో పాల్గొనడం వల్ల ఎంతో నైపుణ్యాన్ని పొందుపరచుకుంటారని అన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న పాఠశాల యజమాన్యానికి, చైర్మన్ నల్ల శమంత, ప్రధానోపాధ్యాయులు శ్రీ పవన్‌ను పత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని,



ప్రెసిడెన్సి ఉన్న పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న కలెక్టర్



పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం

చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా మంచి పట్టుండాలని తెలిపారు. చదువుతోపాటు సంస్కృతిక కార్యక్రమాలు కూడా నేర్పిస్తున్నందుకు పాఠశాల బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మంచి నడవడికతో ఉంటూ చదువుతున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు. కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు మెడల్స్, బహుమతులను అందించారు. అలాగే జిల్లా ఒలంపిక్ సెక్రటరీ బొబ్బిలి నర్సయ్య చేతుల మీదగా జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు సన్మానిస్తూ సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. స్టాల్స్ ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రావ్య, డిన్ మహేష్ ,ఇన్నోవేషన్ టీమ్ ఇంచార్జ్ శ్రీ చరణ్, హెచ్ఆర్ కృపా నిధి, మరియ ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
సోమవారం | ఫిబ్రవరి 12, 2024 | www.navatelangana.com

గుంతల మయంగా ఫతేపూర్ రహదారి

నవతెలంగాణ-బోధన్



సాలుర మండలం ఫతేపూర్ గ్రామానికి వెళ్లే రహదారి కంకరలేసి రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. దాంతో వాహనదారులు ఆ రహదారిపై ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నారు. తగ్గెల్లి రోడ్డు నుండి ఫతేపూర్ వరకు గల కిలోమీటర్ రహదారి ఆడుగడుగునా గుంతలు ఏర్పడడంతో ఆటోలు, ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి గుంతలు పడ్డ రహదారిని తక్షణమే మరమ్మతులు చేయాలని పతేపూర్ గ్రామస్తులు కోరుతున్నారు.

బంజారా ప్రజలకు సాయం చేయాలి

నవతెలంగాణ-కామారెడ్డి



కామారెడ్డి రురల్ సి.ఐ గా విధుల్లో చేరిన రామన్‌ను అల్ ఇండియా బంజారా సేవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రూప్‌సింగ్ నాయక్ ఆదివారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా బంజారా ప్రజలకు తమ వంతు సహాయం చేయాలని సిఐ రామన్ కోరారు. తమ ప్రజలకు పూర్వం నుంచి అన్యాయం జరుగుతుందని, వారికి ఎవరికీ చెప్పుకోవాలో ఎలా చెప్పుకోవాలో తెలియదన్నారు. తమ బంజారా అమాయక ప్రజలకు న్యాయం చేయలని కోరారు. ఈ కార్యక్రంలో అల్ ఇండియా బంజారా సేవ సంగాసభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగడం అభినందనీయం

- **సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది**

నవతెలంగాణ-ఆర్మూర్

గ్రామస్థాయి నుండి ఎందరో క్రీడాకారులు జాతీయ రాష్ట్ర స్థాయికి ఎదగడం అభినందనీయమని సుప్రీం కోర్టు న్యాయవాది రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉషిరెడ్డి అన్నారు. మండలంలోని సుర్బిర్యాల్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అబ్బా రాజేశ్వర్ స్మారక టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి మోహన్ దాస్ తదితరులు టోర్నమెంట్ ను ప్రారంభించారు. ముందుగా అబ్బా రాజేశ్వర్‌కు శ్రద్ధాంజలి ఘటించారు ఆ తరువాత ముప్కాల్, ఆలుర్ జట్ల మ్యాచ్‌ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఉషీ రెడ్డి మాట్లాడుతూ సర్బిర్యాల్ గ్రామంలో 45 సంవత్సరాలుగా కబడ్డీ ఆడుతూ ఎందరో క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ క్రీడాకారులుగా ఎదగడం అభినందనీయం అని అన్నారు. సుర్బిర్యాల్ గ్రామానికి క్రీడాపరంగా అన్ని రకాలుగా సహాయం, ప్రోత్సాహం అందించడానికి రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ముందుంటుందని అని అన్నారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి మోహన్ దాస్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌ను అబ్బా దిలీప్ తన సొంత ఖర్చుతో నిర్వహించడం అభినందనీయం అని, ఈ సర్బిర్యాల్ క్రీడాకారులను ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వడానికి అయిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు అబ్బా దిలీప్, రాఖేష్,కబడ్డీ అసోసియేషన్ కోశాధికారి సంకేపల్లి గంగాధర్, మునిరాజ్, గడ్డి చిన్నయ్య, కే జే రాజేశ్వర్, ప్రమోద్, నిఖిల్, శివ, మధు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యఅతిథి

మరుగుదొడ్ల వినియోగించాలి



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మరుగుదొడ్లను వినియోగించుకోవాలని ఇన్చార్జి ఎంపిడిఓ బ్రహ్మానందం సూచించారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కల్పించారు. మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి, తొర్లికొండ, కొలిప్యాక్ గ్రామాల్లో పారిశు పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

బాల్కొండ ఎంపీడీవో బదిలీ

నవతెలంగాణ -బాల్కొండ



త్వరలో జరగనున్న ఎన్నికల సందర్భంగా మూడేళ్లు పైబడి జిల్లాలోని వివిధ మండలాల్లో పనిచేసిన ఎంపీడీవోలను ఎన్నికల సంఘం బదిలీలు చేపట్టింది. ఈ క్రమంలో బాల్కొండ ఎంపీడీవోగా పనిచేస్తున్న సంతోష్ కుమార్‌ను కామారెడ్డి జిల్లాకు బదిలీ చేశారు. ఆయన సోమవారం రిలీవ్ కానున్నారు. సంతోష్ కుమార్ బాల్కొండ ఎంపీడీవో గా ఈనెల 22న బాధ్యతలు స్వీకరించనున్నారు.

విద్యుత్ ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ-సిరికొండ



బాపూరావ్ మృతదేహం

మండల కేంద్రానికి చెందిన రైతు విద్యుత్‌ఘాతంతో మృతిచెందాడు.

స్థానికులు తెలిపిన సమాచారం మేరకు... కంచెట్టి బాపూరావ్ (46) ఆదివారం ఉదయం తన పొలంలో కరెంటు మరమ్మత్తులు చేయడానికి వెళ్లాడు. ఈ సందర్భంలో కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. 25 కెవి ట్రాన్స్‌ఫార్మర్ హెడ్‌ఫ్యూజులు పోవడంతో వాటిని వేసేందుకు రైతు ఏబిసి స్విచ్ బందు చేసి మరమ్మత్తులు చేసే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. 25 కెవి ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తుల్లో భాగంగా ఏబీసీ స్విచ్ ఆఫ్ చేయగా పైన ఉండే మూడు బ్లేడులకు రెండు మాత్రమే ఓపెన్ అయ్యాయి. ఒక బ్లేడు ఓపెన్ కాకపోవడంతో ట్రాన్స్‌కో అధికారులు డైరెక్ట్ కనెక్షన్ ఇవ్వడంతో ఏబీసీ స్విచ్ ఆఫ్ అయింది అనుకుని రైతు హెడ్ ఫీజులు మరమ్మత్తులు చేయడంతో కరెంటు షాక్ తగిలింది. రైతు మృతికి ట్రాన్స్కో అధికారుల నిర్లక్ష్యమేనని రైతులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈవిషయమై సిరికొండ ఏఈని, డిచ్‌పల్లి ఏడీని వివరణ కోరగా ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. రైతులు నేరుగా ఇలాంటి మరమ్మతులు చేయవద్దని తెలిపారు.

కష్టకాలంలో ఆదుకుంటా

- **ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రతి ఒకరినీ కష్టకాలంలో ఆదుకుంటానని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. దొంకేశ్వర్ మండల కేంద్రం లో ఆదివారం బీజేపీ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఈ గెలుపు బీజేపీ కార్యకర్తల గెలుపు అని, బీజేపీ లో కార్యకర్తలు డబ్బుకు లొంగని నిబద్ధత గలవారని అన్నారు. ప్రతి ఒక్కరూ నియోజకవర్గంలో ఏళ్ల పాటు జెండా మోస్తూ ఉన్నారని రౌడీలు బెదిరంపులు చేసిన.. అక్రమ కేసులు పెట్టిన పార్టీలు మారలేదన్నారు. కార్యకర్తలు నిజమైన నాయకులు అని ఇక నుండి కష్టం ఉంటే ముందుంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ కలిసి ఉండాలని బీజేపీ గెలుపు కోసం పనిచేయాలని అన్నారు కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సురేందర్, ఓబిసి మోర్చ రాష్రకట ఉపాధ్యక్షుడు మరంపల్లి గంగాధర్, ఎంపీటీసీలు సంజీవ్, చిన్న రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్‌లో పల్లకి ఊరేగింపు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో ఆదివారం సాయంత్రం వసంత పంచమి జాతర సంద్భంగా పల్లకి ఊరేగింపు నిర్వహించారు. మంగళ హారతులతో, సన్నాయి వాయిద్యాలతో గ్రామం నుండి శుక్రవారం దేవి ఆలయం వరకు పల్లకి ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగ సాగింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సక్కరం అశోక్, శుకారం దేవి ఆలయ అర్చకులు కృష్ణ పంతులు, పోలీస్ విద్యాసాగర్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆకుల బాజన్న, నాయకులు, గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



నర్సరీకి వాటర్ ట్యాంక్‌తో నీటి సరఫరా

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని పేపర్ మిల్లు గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన నర్సరీకి నీటి వసతి లేకపోవడంతో ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామ కార్యదర్శి అమ్రిన్ పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన ఈ పంచాయతీకి నిధులు అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ నర్సరీని కాపాడాలన్న ఉద్దేశంతో ట్యాంకర్ ద్వారా నీటిని నర్సరీకి అందజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-పోతంగల్



పట్టుకున్న ఇసుక ట్రాక్టర్

హైకోర్టు ఉత్తర్వులను అమలుచేయాలి

- **టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ మెంబర్‌కు**
- **2008 డీఎస్సీ అభ్యర్థుల వినతి**

నవతెలంగాణ- నవీపేట్

టిపిసిసి మేనిఫెస్టో కమిటీ మెంబర్ హర్షవర్ధన్ రెడ్డికి డీఎస్సీ 2008 అభ్యర్థులు రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అమలు చేయాలని ఆదివారం వినతిపత్రం అందించారు. జిల్లా కేంద్రంలో న్యూ అంబేద్కర్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో డీఎస్సీ 2008 కమిటీ ప్రతినిధి ముదాడం సాయి రెడ్డి మాట్లాడుతూ.. 15 సంవత్సరాలుగా న్యాయపోరాటం ఫలితంగా హైకోర్టు ఎస్‌జిటి ఉద్యోగులుగా గుర్తించి ఆరువారాల్లో ఉద్యోగాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని తెలిపారు. కానీ గత ప్రభుత్వం హామీ ఇచ్చి నట్టేట ముంచిందని అన్నారు. అభ్యర్థుల విన్నపాన్ని సానుకూలంగా స్పందించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న డీఎస్సీ అభ్యర్థులు

యువత సంఘ సేవకు ముందు రావటం హర్షణీయం

- **మేయర్ నీతు కిరణ్**

నవతెలంగాణ-కంఠేశ్వర్

యువత సంఘ సేవకు ముందు రావటం హర్షణీయమని మేయర్ నీతు కిరణ్ అన్నారు. ఆదివారం పోచమ్మ గల్లి యస్సి మాల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులతో నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ ప్రమాణ స్వీకారం ఆదివారం చేయించారు. సంఘ అధ్యక్షులు పులి జైపాల్, నీలగిరి చందు, కార్యవర్గ సభ్యులు, యువకులు చిన్న వయసులోనే సంఘ సేవకు ముందుకు రావటం హర్షించదగ్గ పరిణామమని అన్నారు. దశాబ్ద కాలంగా జిల్లాలోనే అతి పెద్ద మాల సంఘంగా గుర్తింపు పొంది ఐక్యతకు నిదర్శంగా నిలుస్తున్న గల్లి సభ్యులకు శుభాకంక్షాలు తెలిపారు. నూతంగా ఎన్నికైన సభ్యులు సంఘం ఖ్యాతిని పెంచే విధంగా ముందుకు సాగాలని, అందరికి ఆదర్శంగా ఉండాలని సంఘ అభివృద్ధికి వెన్నంటే ఉంటామని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గ సభ్యులు పులి జైపాల్, నీలగిరి చందు కోశాధికారి తర్ల రాజేంద్ర ప్రసాద్, గౌరవ అధ్యక్షులు బక్కోళ్ల గంగాధర్, ఉపాధ్యక్షులు గజ్జల శంకర్, అసది రాకేష్, ఎల్మల లక్ష్మి, సహాయ కార్యదర్శులు తర్ల రమేష్, ఎల్మల అభిలాష్, ఎడ్ల సత్యమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి బక్కోళ్ల నిరంజన్ రాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యకమంలో కార్పొరేటర్ అక్బర్ హుస్సేన్, ఎస్సి కార్పొరేషన్ ఈడి దయానంద్, జమాతే ఇస్లాం హింద్ జిల్లా అధ్యక్షులు షైక్ హుస్సేన్, సంఘ పెద్దలు రాజారామ్, నీలగిరి రాజు, అశోక్, సుశీల్, సురేష్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



సంఘ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మేయర్

గ్యాస్ లీకేజితో పేలిన ఇల్లు

- **ఇద్దరికీ తీవ్ర గాయాలు**
- **విచారణ చేపడుతున్న పోలీసులు**

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని మైలారం గ్రామంలో ఆదివారం ఉదయం సుమారు 5 గంటల ప్రాంతంలో గ్యాస్ లీకేజీతో ఇల్లు పేలిపోయింది. ఈసంఘటనలో వృద్ధ దంపతులకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఇంచార్జి ఏఎస్ఐ దుర్గాప్రసాద్ ఇచ్చిన సమాచారం మేరకు.. మైలారం గ్రామానికి చెందిన నరెడ్ల రాజారామ్, గంగు పెద్ద కుమారుడైన పెద్ద గంగారాం ఇంట్లో నే ఓప్రత్యేక గదిలో ఉంటున్నారు. భార్య ఆరోగం బాగాలేకపోవడంతో రాజారామ్ వంట చేస్తున్నారు. శనివారం వంట గ్యాస్ అయిపోవడంతో మరొక గ్యాస్ సిలెండర్ అమర్చారు. ఎప్పటిలాగే రాత్రి వంట చేసిన అనంతరం భోజనం చేసి ఇద్దరు దంపతులు నిద్రపోయారు. ఉదయం సుమారు 5 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో చుట్టుపక్కల వారు మేలుకొని బయటికి వచ్చి చూడగా గ్యాస్ ప్రభావంతో ఇంటి గోడలు పేలిపోయాయి. కిటికీలు ,తలుపులు ఎగిరి సుమారు 20 గజాల దూరంలో పడి ఉన్నాయి. వృద్ధుల హాహాకారాలు అంతలో క్షతగాత్రుడు మంటలతో బయటికి పరుగులు తీస్తూ రాగ చుట్టుపక్కలవారు మంటలను ఆర్పారు. వృద్ధ మహిళకు లేవలేక పోవడంతో ఆమెను బయటికి తీసుకువచ్చారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి క్షతగాత్రులిద్దరిని ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న ఇంచార్జి ఏఎస్ఐ దుర్గాప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సిఐ భిక్షపతికి తెలిపారు. సిఐ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. గ్యాస్ పైపు లీకై ఇంట్లో నిండిపోయి ఉండగా ఉదయాన్నే నిద్రచేచిన వృద్ధుడు రాజారామ్ లైటు వెలిగించడతో ప్రమాదం జరిగిందా లేదా ఉదయం లేవగానే బీడీ కాల్చే క్రమంలో మంటలు చెలరేగాయా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.



పేలుడుకు దెబ్బతిన్న ఇంటిని పరిశీలిస్తున్న పలువురు

5 లక్షల ప్రొసీడింగ్ కాపీ అందజేత



ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే

నవ తెలంగాణ -బాల్కొండ

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రొసీడింగ్ కాపీ అందజేశారు. మండల కేంద్రంలోని గ్రేవ్ యార్డ్ వద్ద సిసి నిర్మాణం కోసం జడ్పీ కో అప్షన్ మెంబర్ మొయిజ్ తన జెడ్పి నిధుల నుండి కేటాయించిన 5 లక్షల ప్రొసీడింగ్ కాపీని కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ మెంబర్ మోయిజ్, మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ ఫాయాజ్ అలీ,మైనారిటీ నాయకులు షేక్ వహాబ్,సయ్యద్ ఇఫ్తేఖారొద్దిన్, సయ్యద్ సలావుద్దీన్,షేక్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-మాచారెడ్డి

మాచారెడ్డిలో ఆదివారం 25 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఆధ్వర్యంలో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ గౌడ్ శ్రీనివాస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్‌పార్టీ మండలప్రధాన కార్యదర్శి

జిల్లా సదస్సును జయప్రదం చేయండి

- **ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి**

నవతెలంగాణ-మాక్లూర్

రైతన్నల సమస్యల పరిష్కారంకోసం ఈనెల 13న నిజామాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని బోర్గం (కె) గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోనే సహకార రంగంలో నడిచే సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెరిపిస్తామని తమ ఎన్నికల ప్రచారంలో తెలిపారన్నారు. కావున ఈ ఫ్యాక్టరీ వల్ల వందల మందికి ఉపాధి దొరుకుతుందని, అలాగే రైతులు చెరుకు పండించడానికి సుముఖంగా ఉన్నారని తెలిపారు. ఈ సదస్సును చెరుకు ఉత్పత్తిదారుల సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం, రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ తుల రాజేందర్, ప్రొఫెసర్ జి, సదానందం హాజరవుతున్నారన్నారు. సదస్సులో జిల్లా రైతులు కూలీలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బైకును ఢీకొన్న ట్రక్కు

- **ఇద్దరికీ గాయాలు.. కేసు నమోదు**

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

బైకును ట్రక్కు ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలైనట్లు ఎస్సై తిరుపతి ఆదివారం తెలిపారు. మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన పైడి రఘు ఆయన తండ్రి ఇద్దరు కలిసి బైక్ పైన డిచ్పల్లికి వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈక్రమంలో పడకల్ తండా వద్ద బైకు వెనుక నుంచి వస్తున్న ట్రక్కు ఢీకొనడంతో బైకు పైన ప్రయాణిస్తున్న పైడి రఘు ఆయన తండ్రికి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. రఘు తల్లి పైడి మల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

సింగిల్‌విండో మాజీ చైర్మన్ మృతి

నవతెలంగాణ-సదాశివనగర్



మండలంలోని పద్మాజివాడి గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ చైర్మన్ జాజవ్ విఠల్ రావు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. 1995-2000 సంవత్సరంలో పద్మాజివాడి సొసైటీలో చైర్మన్‌గా పదవీబాధ్యతలు చేపట్టారు. కొద్దిరోజులుగా అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఆయన.. ఆదివారం మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.

మిరపలో బంతిపూలు

- **విరగబూసిన పూలు**
- **చీడపీడలతో దెబ్బతిన్న మిరప**



విరగబూసిన బంతిపూలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గోదావరి తీరాన పిరాజీ అనే రైతు తన మిరప పంటలో బంతిపూలు సాగు చేశారు. మిరప పంట చీడపీడలతో పూర్తిగా దెబ్బతిందని, పూలు మాత్రం విరబూసాయని ఆయన పేర్కొన్నారు. వాటిని బజారుకు తీసుకువెళ్లి విక్రయించే స్తోమత లేకపోవడంతో అలాగే వదిలివేశారు. గోదావరికి వచ్చే భక్తులకు అవి ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. మిరప పంట చీడపీడలతో దెబ్బతిందని, తన పంట పొలంలో పూలను చూసి ఆనందిస్తున్నట్లు ఆయన పేర్కొంటున్నారు.